విలేకరులు కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
9177108128, 9966847463



# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com


తీన్మార్ ప్రేరణ ప్రశ్న..

సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..



రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 304 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 10 మే 2026 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.





# ఢిల్లీలో ఉగ్రవాదుల కుట్ర

- బీజేపీ కేంద్ర కార్యాలయమే లక్ష్యంగా స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలతో అలర్ట్
- బీజేపీ ఆఫీస్ వద్ద పారామిలటరీ దళాల మోహరింపు
- అణువణువూ గాలిస్తున్న ఢిల్లీ పోలీసులు




*న్యూ ఢిల్లీ, మే 09 (తీన్మార్ న్యూస్):*
దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రవాదులు మరోసారి విధ్వంసానికి కుట్ర పన్నారన్న నిఘా వర్గాల హెచ్చరికలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేంద్ర కార్యాలయం, దాని పరిసరాల్లోని కీలక ప్రభుత్వ సంస్థలే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో భద్రతా సంస్థలు అత్యంత అప్రమత్తమై బీజేపీ కార్యాలయం వద్ద భారీగా పోలీసు బలగాలను, పారామిలటరీ దళాలను మోహరించాయి. ఎటువంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా ప్రత్యేక దళాలను

2లో




# ఇకపై ఒకే గొడుగు కిందకు టెన్త్, ఇంటర్

పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విలీనం

ఏర్పాటు కానున్న తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు

ఇంటర్ బోర్డు రద్దు దిశగా అడుగులు


*హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):*
తెలంగాణ విద్యాశాఖలో భారీ సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్‌ను విలీనం చేస్తూ, రెండు విభాగాలు కలిపి ఒకే పరీక్షల బోర్డు కిందకు వచ్చేలా నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచే ఈ విధానం అమలు కానుండటంతో, అతి త్వరలో దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం

2లో



# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పనివేళలు పొడిగింపు

- మే 12 నుంచి ఉదయం 9:30 కే రిజిస్ట్రేషన్లు ప్రారంభం
- 15 కార్యాలయాల్లో ప్రత్యేక వెసులుబాటు
- భూముల ధరల క్రమబద్ధీకరణకు నిర్ణయం
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



*హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):*
తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువలను సవరించాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ ధరలకు, రిజిస్ట్రేషన్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాలను గుర్తించిన ప్రభుత్వం, వాటిని క్రమబద్ధీకరించాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానించినట్లు ఆయన తెలిపారు. భూముల ధరల సవరణ

2లో

*తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్):*
తెలంగాణ అభివృద్ధి పథంలో మరో కీలక అడుగు పడనుంది. రాష్ట్ర మౌలిక సదుపాయాల రంగాన్ని సమూలంగా మార్చేలా, సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు గచ్చిబౌలిలోని హెచ్ఐసీ సెంటర్ వేదికగా ఈ అధికారిక కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొననున్నారు.ఈ పర్యటనలో భాగంగా రవాణా రంగానికి పెద్దపీట వేస్తూ రూ. 3,180 కోట్లతో హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో

వివరాలు 2లో..

# తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ వరం

రూ. 9,400 కోట్లతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం

హైదరాబాద్ వేదికగా వికాస పర్వం -నేడు రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ




2లో



2లో

# మహిళలకు రక్షణ ఎక్కడ

డీజీపీ భార్య హత్యకేసులో పురోగతి ఏది?
కరీంనగర్ దోపిడీ దొంగల మాటేమిటి..
తెలంగాణలో కుప్పకూలిన శాంతిభద్రతలు
మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు

ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్ర ప్రత్యేక ప్రదర్శన

2లో..




# రేవంత్ రెడ్డి ప్రస్థానంపై "ఒక యోధుని ప్రజాపాలన చిత్రం"

*హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):*
తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం, ఆయన నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వ విధానాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన లి"ఒక యోధుని ప్రజాపాలన"లి పూర్తి స్థాయి చిత్రం నేడు విడుదలైంది. ఈ చిత్ర ప్రత్యేక ప్రదర్శనను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో మే 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేశారు. గిరి నల్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి కార్తీక్ కొడకండ్ల సంగీతాన్ని, అలోషియస్ జేవియర్ కూర్పును అందించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ నేరెళ్ల కోదండరామ రెడ్డి మరియు అనంత్ నకిరేకంటి

వివరాలు 2లో..

# బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ద్రోహం చేశాయి..

- అందుకే తెలంగాణ రక్షణ సేన ఆవిర్భావం
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం పోరుబాట
- సాగునీటి సాధన సభలో కవిత హెచ్చరిక

*షాద్‌నగర్, మే 09 (తీన్మార్ న్యూస్):*
పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని చౌదరిగూడెం మండలం లక్ష్మీదేవిపల్లిలో నిర్వహించిన 'పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కవిత.. దసరా పండుగలోగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో పాదయాత్ర చేపడతామని అల్టిమేటం జారీ

2లో






2లో

# బండి సంజయ్ కొడుకుపై పిడి యాక్ట్ పెట్టాలి

2లో..

బేటీ బచావో అంటే ఇదేనా..?
పీఎం మోడీ సమాధానం చెప్పాలి
ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు



# బేటీ బచావో.. నినాదం మాత్రమేనా?

- బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు
- కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- మైనర్ బాలికకు న్యాయం కోసం రాహుల్ గాంధీ వస్తారా
- బీజేపీ- కాంగ్రెస్ అపవిత్ర ఒప్పందం
- బాధితురాలికి బీఆర్ఎస్ అండ: కేటీఆర్



*హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):*
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఒక

వివరాలు 2లో..

# పోలీసులపై కమలాకర్ చిందులు



- ఏకవచనంతో సంబోధనపై దుమారం
- దొంగలను పట్టుకోవడం చేతకాదు కానీ..
- పోలీసులపై ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

# బీసీల కోసం కదం తొక్కిన వీహెచ్



అంబర్‌పేటలో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం
బీసీ కులగణన తేల్చాకే తెలంగాణకు మోడీ రావాలి
వీ.హనుమంతరావు కీలక డిమాండ్

2లో




2లో

# హైదరాబాద్ వాసులకు అలర్ట్

ప్రధాని పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 వరకు దారులు బంద్

# కొత్తపల్లిలో అవినీతి బాగోతం

- సర్పంచ్ వర్సెస్ అధికారి
- నిరుపేదల రక్తం తాగుతున్న సీఏ
- చోద్యం చూస్తున్న అధికారులు
- లోన్ల పేరిట లూటీ.. విచారణకు ఏపీఎం వెనుకంజ
- ప్రశ్నిస్తే రాజకీయ రంగు



**నిరుపేద మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు కొందరు అవినీతిపరులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. బ్యాంకు లోన్ల పేరుతో కమ్యూనిటీ అసిస్టెంట్ (సీఏ) మహిళల రక్తం తాగుతుంటే, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఆధారాలతో సహా సర్పంచ్ ఫిర్యాదు చేసినా.. విచారణ చేపట్టకుండా అధికారులు రాజకీయ కారణాలు చెబుతూ బుకాయించడం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కొత్తపల్లి గోరి మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలో తీవ్ర కలకలం రేపుతోంది.**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 07 (తీన్మార్ న్యూస్): గొరికొత్తపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా సంఘాలకు సీఏగా వ్యవహరిస్తున్న వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు. ప్రతి నెలా ఒక్కో సంఘంలోని ఒక్కో సభ్యురాలి నుంచి రూ. 150, అలాగే బ్యాంకు లోను మంజూరైతే ఏకంగా ఒక్కొక్కరి నుండి రూ. 2000 చొప్పున అక్రమంగా డిమాండ్ చేసి వసూలు చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వకపోతే లోన్లు రానివ్వకుండా చేస్తామని, పద్ధతి దారుణంగా మారిందని బాధితులైన జవ్వాజి శిరీష, బోరగాని సంధ్యారాణి, తోట సునీత తదితర మహిళలు బహిర్గతం చేశారు.





**బాధితుల పక్షాన నిలిచిన సర్పంచ్.. ఏపీఎంకు ఫిర్యాదు**

మహిళల ఆర్థికంగా దోచుకుంటున్న సీఏ తీరుపై బాధితులు గ్రామ సర్పంచ్ జవ్వాజి రమేష్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. మహిళలు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదుల ఆధారంగా.. సర్పంచ్ నేరుగా ఏపీఎం (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారి) కు సర్పంచ్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సదరు సీఏను తక్షణమే విధుల నుంచి తొలగించాలని, గ్రామ పంచాయతీలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.


## విచారణకు బదులు వితండవాదం రాజకీయ రంగుతో.. నిర్లక్ష్యం

సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేయాల్సిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విచారణకు రాకుండా దానికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారు.



సర్పంచ్ ఏపీఎంకు ఇచ్చిన పిర్యాదు

**అధికారి వాదన:** గ్రామ పంచాయతీలో విచారణ సభ పెట్టడం పట్ల స్థానిక కాంగ్రెస్ నేతలు అభ్యంతరం చెబుతున్నారని అధికారి చెప్పుకొచ్చారు. పైగా, "మహిళలను సర్పంచ్ బెదిరించి, రేషన్ కార్డులు తీసేస్తానని భయపెట్టి ఈ ఫిర్యాదు చేయిస్తున్నారని" ప్రత్యర్థులు అంటున్నారని ఎదురువాదనకు దిగారు. నిజంగా అన్యాయం జరిగితే నేరుగా కలెక్టరేట్‌లో, గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవాలని బాధ్యతారహితంగా ఉచిత సలహా ఇచ్చారు



మహిళా సంఘం సభ్యురాళ్లు సర్పంచ్‌కి ఇచ్చిన పిర్యాదు

**అధికారుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం..** యాక్షన్ కు డిమాండ్ మహిళల లిఖితపూర్వక ఫిర్యాదులు ఇచ్చినా అధికారులు వక్రీకరించడంపై సర్పంచ్ రమేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇందులో అధికారుల ప్రమేయం, అండదం...అధికారి (ఏపీఎం)మహిళా సంఘం సభ్యురాళ్లు సర్పంచ్ కి ఇచ్చిన పిర్యాదు.సర్పంచ్ ఏపీఎం కు ఇచ్చిన పిర్యాదు.

## మహిళలకు రక్షణ ఎక్కడ ?

**హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):**
కరీంనగర్‌లో గోల్డ్ షాపులో దొంగలు పడితే.. ఆ బంగారం చోరీ చేసిన దొంగల ఇప్పటికే దేశం విడిచి పారిపోయారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. వాళ్లను పట్టుకోరా అంటే చాత కాదు. పట్టపగలు కరీంనగర్ నడిబొడ్డున కిలోల కొద్దీ దొంగతనం చేసి దేశం విడిచి పారిపోతే వాళ్లను పట్టుకునే తెలివి లేదు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి రాత్రి పోయి రోడ్డుపై నిలబడితే పోకిరీలు వచ్చి ఏ రకంగా ప్రవర్తించారో.. మహిళలపై ఎలా ప్రవర్తిస్తున్నారో ఆమె స్వయంగా సోషల్ మీడియాలో పెట్టారు. అంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎంత దారుణంగా తయారయ్యిందో మనకర్థమవుతోంది.నిన్న హైదరాబాద్ నడిబొడ్డున ఓ సీనియర్ పోలీస్ అధికారి డీజీపీ భార్యను హత్య చేస్తే ఇప్పటివరకు వాళ్లను పట్టుకున్న పరిస్థితి లేదు. ఇంక జాగ్రత్తగా ఉండండి అంటూ పోలీస్ కమిషనర్ హైదరాబాద్ స్టేట్‌మెంట్ ఇస్తడు. మేమెట్లాగో జాగ్రత్తగా ఉంటాం. దానికి నువ్వు పోలీస్ కమిషనర్ ఎందుకు..? అని ప్రశ్నించారు. ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేస్తే పట్టుకునే దిక్కు లేదు. కరీంనగర్ నడిబొడ్డున దోపిడీ దొంగలు బంగారం ఎత్తుకుపోతే పట్టుకునే దిక్కు లేదు. ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్‌ల మీద దాడి చేస్తే కనీసం ఆపే పరిస్థితి లేదు. ఒక మహిళ అర్ధరాత్రి పూట హైదరాబాద్‌లో నడిచే పరిస్థితి లేదు. కానీ బీఆర్ఎస్ నాయకుల మీద మాత్రం రాజకీయ వేధింపులకు కొదవ లేదన్నారు.కేసుల కేసులు పెట్టి అక్రమ కేసులు చేసి.. అరెస్టుల మీద అరెస్టులు చేసి జైలు నుంచి బయటకు రాకుండా చేస్తున్నారు. మహిళల రక్షణ ఫెయిలవడంలో అభివృద్ధి చూపిస్తున్నరు. మీరు హైదరాబాద్ పరువు తీసేసిన్రు. ఒకప్పుడు లా అండ్ ఆర్డర్‌లో తెలంగాణ దేశానికి దిక్సూచి. కేంద్రప్రభుత్వం తెలంగాణను అనేక సందర్భాల్లో మెచ్చుకున్నది. మహిళా పోలీస్ కమిషనర్ మంచి ప్రయత్నమే చేయొచ్చు. కానీ పరిస్థితి ఎట్లా ఉందనడానికి అది అద్దం పడుతున్నది. పరిస్థితి తీవ్రతకు కూడా అద్దం పడుతున్నది. హైదరాబాద్‌లో ఎంత దారుణమైన పరిస్థితులున్నాయన్నారు.

## బండి సంజయ్ కొడుకుపై పిడి యాక్ట్ పెట్టాలి

**హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో గత పదిహేను రోజులుగా శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మరియు హోం మంత్రిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో యూనివర్సిటీలో ర్యాగింగ్ కేసుల్లో ఉన్న వ్యక్తిపై ఇప్పుడు అత్యాచార యత్నం వంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చాయని, బాధితురాలికి న్యాయం చేయడంలో ప్రభుత్వం వెనుకాడుతోందని ఆరోపించారు.
సాయి భగీరథ్‌పై ఫిర్యాదు చేయడానికి బాధితురాలి తల్లి పోలీస్ స్టేషన్‌కు వస్తే, సుమారు ఎనిమిది గంటల పాటు వేచి చూసేలా చేశారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. నిందితుడికి స్టేషన్ బెయిల్ లభించేలా అత్యంత బలహీనమైన సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేశారని ఆయన మండిపడ్డారు. బాధితురాలి స్టేట్‌మెంట్‌ను వెంటనే మెజిస్ట్రేట్ ముందు 164 దీమీూా కింద రికార్డు చేయించాలని డిమాండ్ చేశారు. సైబరాబాద్ కమిషనర్ ఈ విషయంలో ఎందుకు ప్రెస్ మీట్ నిర్వహించి వివరాలు వెల్లడించడం లేదని, బండి సంజయ్ కుమారుడి విషయంలో ఒక న్యాయం, ఇతరుల విషయంలో మరో న్యాయం ఎందుకని ఆయన ప్రశ్నించారు. దేశంలో 'బేటీ బచావో' అని నినాదాలు ఇచ్చే ప్రధాని మోడీ, తన కేబినెట్ మంత్రి కుమారుడిపై వచ్చిన ఈ తీవ్రమైన ఆరోపణలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించేందుకు సిబిఐకి అప్పగించాలని కోరారు. రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముగ్గురూ కలిసి సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, అందుకే పేట్ బషీర్ బాగ్ మరియు కరీంనగర్ పోలీస్ స్టేషన్ల సిసి కెమెరా దృశ్యాలను రాష్ట్ర డిజిపి వెంటనే భద్రపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో బాధితురాలిపై 'హనీ ట్రాప్' పేరుతో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బాధితురాలి కుటుంబానికి ప్రాణభయం ఉందని, వారికి ఏమైనా జరిగితే తెలంగాణ పోలీసులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. సాయి భగీరథ్‌పై తక్షణమే పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని, బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మన్నె క్రిషాంక్ వంటి వారిపై అక్రమంగా కేసులు పెడుతున్న పోలీసులు, ఇంతటి దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆయన నిలదీశారు.

## పోలీసులపై గంగుల కమలాకర్ చిందులు

**కరీంనగర్, మే 09 (తీన్మార్ న్యూస్):**
బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో కరీంనగర్ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను పోలీసులు ముందస్తు చర్యగా గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు, పోలీసులకు మధ్య భారీ వాగ్వాదం జరగడంతో నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కింది. తమ నివాసం నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించిన గంగులను పోలీసులు అడ్డుకోవడంతో ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పోలీసులను ఏకవచనంతో సంబోధిస్తూ, తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఇది మా ఇల్లు.. మమ్మల్ని మా ఇంట్లోనే ఎలా నిర్బంధిస్తారు?" అంటూ పోలీసులపై చిందులేశారు. శాంతియుత నిరసనలకు కూడా అవకాశం ఇవ్వకపోవడంపై ఆయన ఆవేశంతో ఊగిపోయారు. ఈ క్రమంలో గంగుల కమలాకర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. "దొంగలను పట్టుకోవడం చేతకాదు కానీ, మమ్మల్ని పట్టుకుంటారా? హే.. జరగయ్య" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పోలీసుల పట్ల అలా ప్రవర్తించడం సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై పోలీసు వర్గాలు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విధి నిర్వహణలో ఉన్న అధికారుల పట్ల కనీస గౌరవం లేకుండా ప్రవర్తించడం, ఏకవచనంతో సంబోధించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాప్రతినిధులే చట్టాన్ని గౌరవించకపోతే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనతో కరీంనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు మరియు పోలీసుల మధ్య గ్యాప్ మరింత పెరిగినట్లయింది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ద్రోహం చేశాయి..

మొదటిపేజి తరువాయి

చేశారు.గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అతీగతి లేకుండా పోయిందని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను తాను నల్లమల పులిబిడ్డ అని చెప్పుకుంటారు తప్ప, ఈ కాలంలో ప్రాజెక్టు కోసం తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. కృష్ణా నది నీటిని సాగునీటి అవసరాలకు వినియోగించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం చేజార్చుకుంటోందని, రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే కాంగ్రెస్‌కు ముఖ్యమయ్యాయని ఆమె మండిపడ్డారు.ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై 33 వేల కోట్లు ఖర్చు చేసినా, కనీసం 33 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బీఆర్ఎస్ దుర్వినియోగం చేసిందని, నీళ్ల విషయంలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరని ఆమె పేర్కొన్నారు. తెలంగాణకు నీటి విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దడానికే తెలంగాణ రక్షణ సేన పుట్టిందని ఆమె స్పష్టం చేశారు.
దసరా నాటికి పనులు ప్రారంభం కాకపోతే ప్రాజెక్టు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ప్రభుత్వం చేస్తున్న విద్రోహాన్ని ప్రజల ముందు ఉంచుతామని కవిత హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే జాతీయ హోదా కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో సాగునీటి సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని కవిత పిలుపునిచ్చారు.?

## ఇకపై ఒకే గొడుగు కిందకు టెన్త్, ఇంటర్

మొదటిపేజి తరువాయి

ఉన్న ఎస్ఎస్‌సీ బోర్డు, ఇంటర్ బోర్డులను కలిపి 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు'గా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం 1971 ఇంటర్ విద్యా చట్టాన్ని రద్దు చేసి, 1982 విద్యా చట్టాన్ని సవరించనున్నారు. విలీనం తర్వాత జూనియర్ కళాశాలలు కూడా పాఠశాల విద్యాశాఖ పరిధిలోకి వస్తాయి. కేంద్ర విద్యాశాఖ సిఫార్సుల మేరకు ఈ ఏకీకృత విధానాన్ని అమలు చేస్తున్నారు. పదో తరగతి తర్వాత చదువు మానేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ఇంటర్ వైపు మళ్లించడం సులభమవుతుంది. పాఠశాల విద్య పరిధిలోకి ఇంటర్ వస్తే సమగ్ర శిక్షా, పీఎం శ్రీ వంటి పథకాల ద్వారా కేంద్రం నుంచి భారీగా నిధులు పొందే వీలుంటుంది. స్కూళ్లు, కాలేజీలు కలిసి ఉండటం వల్ల ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, ఇతర మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వాడుకోవచ్చు. ఒకే ఉపాధ్యాయులు ఇంటర్ వరకు బోధించడం వల్ల విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడం సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు వేగంగా కసరత్తు చేస్తున్నారు.

## రేవంత్ రెడ్డి ప్రస్థానంపై "ఒక యోధుని ప్రజాపాలన చిత్రం"

మొదటిపేజి తరువాయి

వంటి ప్రముఖులు ప్రత్యేక సహకారం అందించడం గమనార్హం.ఈ చిత్రం ప్రధానంగా ప్రజా సమస్యలు మరియు వాటి పరిష్కారం దిశగా సాగుతున్న పాలనను ఇతివృత్తంగా ఎంచుకుంది. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, వృద్ధులు మరియు సామాన్య ప్రజల జీవితాల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులను, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇందులో కళ్లకు కట్టినట్లు చూపించనున్నారు. ఒక సామాన్య నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు, ఆయన పోరాట పటిమను ఈ సినిమా ద్వారా విశ్లేషించారు. విడుదలైన పోస్టర్ల నుంచే రాజకీయ మరియు సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచిన ఈ చిత్రం, నేటి సమాజంలో ప్రజాపాలన ప్రాధాన్యతను చాటిచెప్పేలా రూపొందింది.

## తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ వరం

మొదటిపేజి తరువాయి

భాగంగా గుడెబల్లూర్ నుండి మహబూబ్‌నగర్ వరకు నిర్మించనున్న 4-లేన్ల రహదారి పనులకు ప్రధాని పునాది రాయి వేయనున్నారు. దీనితో పాటు రైల్వే రంగంలో రూ. 1,550 కోట్ల విలువైన పనులను జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో ప్రధానంగా కాజీపేట -- విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులో పూర్తయిన విభాగాలు మరియు కాజీపేటలో రూ. 300 కోట్లతో నిర్మించిన రైల్ అండర్ రైల్ బైపాస్ లైన్ అందుబాటులోకి రానున్నాయి. పారిశ్రామిక మరియు వస్త్ర రంగాల్లో తెలంగాణను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు వరంగల్‌లో రూ. 1,700 కోట్లతో నిర్మించిన పీఎం మిత్ర పార్క్ (కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్)ను ప్రధాని ప్రారంభించనున్నారు. అలాగే రూ. 2,360 కోట్లతో జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇవి వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి ఊతమివ్వనున్నాయి. మరోవైపు ఇంధన భద్రతలో భాగంగా హైదరాబాద్ మల్కాపూర్‌లో రూ. 610 కోట్లతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్మించిన అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ గ్రాూూ టెర్మినల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపడుతున్న ఈ భారీ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా, తెలంగాణను దేశంలోనే పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలపనున్నాయి.

## హైదరాబాద్ వాసులకు అలర్ట్

మొదటిపేజి తరువాయి

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు (ఆదివారం) భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ రేపు మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు, స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## బేటీ బచావో.. నినాదం మాత్రమేనా?

మొదటిపేజి తరువాయి

మైనర్ బాలికకు న్యాయం చేయడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. మీ 'బేటీ బచావో' కేవలం ఒక నినాదమేనా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కుమారుడిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతోందని నిలదీశారు. బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని లేదా ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 'జంగిల్ రాజ్' నడుపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ గతంలో ఉన్నావో కేసులో బాధితులకు అండగా నిలిచినట్లుగా, ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ఈ మైనర్ బాలికకు అండగా నిలబడతారా? అని ప్రశ్నించారు. 17 ఏళ్ల మైనర్ బాలిక ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడానికి మూడు నెలలు పోరాడాల్సి రావడమే కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని విమర్శించారు. బాధితురాలిని నిందితురాలిగా చూపిస్తూ ఆమెపైనే హనీ-ట్రాప్ మరియు వసూళ్ల కేసులు పెట్టడంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఏ నిబంధన ప్రకారం మైనర్ బాలికపై ఎదురు కేసులు నమోదు చేశారు? న్యాయం కోసం ఆ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేయడం మనందరికీ సిగ్గుచేటు" అని అన్నారు. బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలు ఒక అపవిత్రమైన ఒప్పందానికి వచ్చి బాధితురాలి కుటుంబాన్ని వేధిస్తున్నాయని ఆరోపించారు. ఆడబిడ్డల గౌరవం కోసం, వారి రక్షణ కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశామని, అవసరమైతే మళ్ళీ మిలియన్ సార్లు పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బీసీల కోసం కదం తొక్కిన వీహెచ్

**తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్):**
ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనపై ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు కీలక ప్రకటన చేశారు. జనగణనలో భాగంగా బీసీ కులగణననూ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వీహెచ్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. హైదరాబాద్ అంబర్‌పేటలోని తన నివాసంలో ఉదయం పదిన్నర గంటల నుంచి ఆయన దీక్ష మొదలెట్టారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. జనగణనలో బీసీల కాలం మెన్షన్ చేయాలి. బీసీ జనం పెరుగుతున్నారు.. జనగణన ద్వారా మాకు న్యాయం చేయాలి. ఎస్సీ, ఎస్టీల న్యాయం చేస్తున్నారు.. బీసీలు మీకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. మోడీకి రెండు లెటర్స్ రాశాము.. వాటికి జవాబు చెప్పాలి. బీసీలపై నిర్ణయం తీసుకున్న తర్వాతే మోడీ తెలంగాణకు రావాలి. బీసీలకు న్యాయం జరగాలి.. ఉద్యోగాలు రావాలి.. మోడీ నిర్ణయం తీసుకునేలా తెలంగాణ బీజేపీ ఎంపీ ఒత్తిడి చేయాలని. దేశాన్ని ముక్కలు చేయాలనే ఉద్దేశంతో బీజేపీ, మతపరంగా ముందుకు వెళ్తోంది. మహిళా రిజర్వేషన్లలోనూ బీసీలకు కోట ఇవ్వలేదు.. దీనిపై మా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్లో కొట్లాడారు.. తరచూ బీసీని అని చెప్పుకునే మోడీ నా ప్రశ్నలకు సమాధానం చెప్పిన తర్వాతనే తెలంగాణలో అడుగుపెట్టాలి. లేకపోతే దేశం మొత్తం తిరిగి మోడీని, బీజేపీని ఎండగడతా అని వీహెచ్ కీలక ప్రకటన చేశారు.

## ఢిల్లీలో ఉగ్రవాదుల కుట్ర

మొదటిపేజి తరువాయి

సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిఘా వర్గాల విశ్లేషణ ప్రకారం.. ఉగ్రవాద సంస్థలు ఈసారి అత్యంత ప్రమాదకరమైన పద్ధతులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆత్మాహుతి దాడులు, కారు బాంబు పేలుళ్లు, కాల్పులు లేదా ఐఈడీలను అమర్చడం వంటి విధ్వంసకర కుట్రలు జరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో డీడీయూ మార్గ్ పరిసరాల్లోని ప్రతి అంగుళాన్ని భద్రతా దళాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. నిరంతరం నిఘా కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిశిత దృష్టి సారించాయి. గతంలో పార్లమెంట్‌పై జరిగిన దాడి, 2005 వరుస పేలుళ్లు, ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన కారు బాంబు ఘటనల నేపథ్యంలో భద్రతా బలగాలు అప్రమత్తతను పతాక స్థాయికి తీసుకెళ్లాయి.
దేశ రాజధాని ఎప్పుడూ ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉండటంతో తాజా హెచ్చరికలను భద్రతా విభాగం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. గతంలో కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్ వంటి వాణిజ్య ప్రాంతాలతో పాటు హైకోర్టు వద్ద జరిగిన పేలుళ్లు అనేక ప్రాణాలను బలిగొన్నాయి. ఈ చేదు జ్ఞాపకాల నేపథ్యంలో, ఇప్పుడు బీజేపీ కేంద్ర కార్యాలయానికి ముప్పు ఉందన్న సమాచారం ఢిల్లీ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టిస్తోంది. ప్రస్తుతం రాజధాని అంతటా హై అలర్ట్ ప్రకటించి, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పనివేళలు పొడిగింపు

మొదటిపేజి తరువాయి

ద్వారా వాస్తవ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రద్దీ ఎక్కువగా ఉన్న 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పని వేళలను పొడిగిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. చంపాపేట, సరూర్‌నగర్, వనస్థలిపురం, గండిపేట్, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి కీలక కార్యాలయాల్లో మే 12వ తేదీ నుంచి ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అవసరమైతే ఈ సమయాన్ని మరింత పెంచేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కేవలం పని వేళలు పెంచడమే కాకుండా, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదనపు రద్దీ ఉన్న ఇతర ప్రాంతాలను గుర్తించి అక్కడ కూడా పని వేళల పొడిగింపును అమలు చేయాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు నిర్వహించే తహశీల్దార్ కార్యాలయాలతో సమన్వయం చేసుకుంటూ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం మరియు పారదర్శకతను పెంచాలని రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## -ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి, -విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ కోరారు. కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో అదనపు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సూచనలు ఆదేశాల మేరకు సంబంధిత అంశాలపై పకడ్బందీగా ముందుకెళ్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్వైజర్లు, ఎన్నుమరేటర్లకు గూగుల్ సమా వేశం నిర్వహించి దిశా నిర్దేశం చే యాలని సంబంధిత శాఖల అధికా రులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ఇంటర్మీ డియట్ అధికారి మదర్, ఈ ఈ అరుణ్ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, సిపిఓ శ్రీనివాసరావు,డి.ఎస్ఓ రమేష్, డి ఎం సప్లై సివిల్ సప్లై నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల కోసం ఏఐ అనుసంధానంతో చాట్‌బాట్ సేవలు

**ములుగు జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, 18 జిల్లాల్లో 70.39 లక్షల వినియోగదారులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందిస్తున్నామని, ఈ దిశగా మే 8, 2026 నుండి కృత్రిమ మేధ ఆధారిత వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభించామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి . బిక్షపతి తెలిపారు. ఇందులో వినియోగదారులు తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషలలోనూ మెసేజ్ చేసిన ఏఐ ఉపయోగించి ఆ ప్రశ్నను అర్ధం చేసుకొని అందుకు తగట్టుగా విశ్లేషించుకుని సమాచారాన్ని అందిస్తుందని వివరించారు. తమ స్వంత మాటల్లో వినియోగదారులు తెలుగులో, ఇంగ్లీష్ లో టైప్ చేయవచ్చని తెలిపారు.

**వాట్సాప్ చాట్‌బాట్ ద్వారా ఈ క్రింది సేవలు పొందవచ్చు :**

1. బిల్లు విచారణ : ప్రస్తుత బిల్లు మొత్తం మరియు చెల్లింపు తేదీ
2. చెల్లింపు స్థితి : వినియోగదారులు చెల్లించిన రికార్డు తెలుసుకోవచ్చు
3. ఫిర్యాదు నమోదు : తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషలలోనూ వివరాలు తీసుకుంటుంది. వినియోగదారునికి ఫిర్యాదు టికెట్ ఇస్తుంది.
4. ఫిర్యాదు టికెట్ : టికెట్ నంబర్ ద్వారా మరల ఏ ఫిర్యాదు స్థితినైనా తెలుసుకోవచ్చు.
5. అంతరాయ సమాచారం: వినియోగదారు సేవా ప్రాంతంలో ప్రస్తుత అంతరాయ స్థితిగతులను తెలుసుకోవచ్చు
6. టిజిఎన్పీడీసీఎల్ హెల్ప్ లైన్ : చాట్‌బాట్‌కు సమాధానం చెప్పలేని , పరిష్కరించలేని సమస్య వచ్చినప్పుడు వినియోగదారునిని ఏజెంట్‌కు తరలించి పరిష్కరించబడతాయి. ఈ వాట్సాప్ చాట్‌బాట్ సేవలు వినియోగదారులకు 24ఐ7 అందుబాటులో సేవలు కొనసాగుతాయని, రైతులకు అర్థమయ్యే విధంగా తెలుగు భాషాలో అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు . విద్యుత్ బిల్లుల పూర్తి సమాచారం, బిల్లుల విచారణలు, చెల్లింపుల స్థితి సెకన్లలో పరిష్కరించబడతాయన్నారు. కాల్ వేటింగ్ టైమ్ ఉండదని, ఏజెంట్ క్యూ కూడా లేదని, మెను నావిగేషన్ ఉంటదన్నారు. తమ మొబైల్‌లో 8712481489 ద్వారా వాట్సాప్‌లోకి వెళ్లి కావలసిన సేవలను సులభంగా పొందవచ్చన్నారు. ఈ సేవలను నేరుగా యాక్సెస్ చేయడానికి https://wa.me/918712481489 లింక్ పై క్లిక్ చేయవచ్చున్నారు. వినియోగదారులు తమ మొబైల్ ద్వారా ఇంట్లోనే కూర్చుని ఈ వాట్సాప్ చాట్‌బాట్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.ఈ కోరారు. టీజీఎన్పీడీసీఎల్ ఎప్పటికప్పుడు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాట్సాప్ చాట్‌బాట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# స్వీయ జనగణనకు ఒక్క రోజే అవకాశం

## -జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
స్వీయ జనగణనలో ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. https://se.census.gov.in? అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# జిల్లాలో స్వీయ గణన మారథాన్ రన్



**మహబూబాబాద్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు జనాభా గణన కార్యక్రమంలో ఈరోజు పట్టణంలోని రైల్వే స్టేషన్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు స్వీయ గణన మారథాన్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, అదనపు జనగణన అధికారి అనిల్ కుమార్, హాజరై ర్యాలీని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ స్వీయ గణన వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన ప్రారంభించి నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన, ఇండ్ల సందర్శన జనగణన సిబ్బంది హాజరుకానున్నారని, ఆ కార్యక్రమంలో తమ వివరాలన్నీ నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఈ జన గణన కార్యక్రమంలో పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, సెన్సెస్ సిబ్బంది వినయ్, ఉద్యోగులు అశోక్, రాము, వెంకటేశ్వర్లు,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వివరాలను నమోదు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
స్వీయ జనగణనలో ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. https://se.census.gov.in? అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు.జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతాయని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# దశదినకర్మలకు హాజరైన మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి



**తాడ్వాయి, మే 09 (తీన్మార్ న్యూస్):**
ములుగు నియోజకవర్గం తాడ్వాయి మండలం కల్వపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం సారయ్య పరమపదించగా ఈరోజు వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మలకు హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులని ఓదార్చిన ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మరియు మాజీ మావోయిస్ట్ బడే దామోదర్. ఈ కార్యక్రమంలో కల్వపల్లి గ్రామ పెద్దమనుషులు యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాల్లో పాల్గొన్న మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ

## -ప్రతి ఇంట్లో పెద్దమ్మ తల్లి ఫోటో తప్పకుండా ఉండాల్సిందే

## -మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు



**నర్సంపేట, మే 09 (తీన్మార్ న్యూస్):**
శనివారం నాడు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా దుగ్గొండి మండలం, తొగర్ రామయ్యపల్లె కి చెందిన పల్లె రమేష్ సరోజనల కూతురు ప్రశాంతి తో తిమ్మంపేట కు చెందిన భూమా రాజేశ్వరి భాస్కర్ (కీ.శే) ల కుమారుడు కుషాల్ తో గిర్నిబావి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగింది. అదేవిధంగా నల్లబెల్లి మండలం, రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల నాగరాజు సరిత ముదిరాజ్ ల కూతురు సాత్విక వివాహం హన్మకొండ కు చెందిన రావుల జ్యోతి శివ కుమార్ ( కీ. శే) ల కుమారుడి మహదేవ్ తో తిమ్మంపేటలో జరిగింది. అదేవిధంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు అఖిల్ తేజ – శ్రీ నిశిత ల వివాహం నర్సంపేట లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో జరిగింది.ఈ వివాహాలకు పులి దేవేందర్ లావణ్య ముదిరాజ్, నీరటి రాజు ముదిరాజ్ లతో పాటు మెపా జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ముదిరాజ్ ల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఫోటో తప్పకుండా ఉండాలని, ఇందుకోసం ప్రతి గ్రామంలో అవగాహన కల్పించే బాధ్యత మెపా తీసుకుంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు,అడ్వకేట్ పులి లావణ్య, మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్,భూమా రాజేందర్,గూబ రాజు, బిక్కాజీ పల్లె సర్పంచ్ బండారి రమేష్, ప్రకాష్, పల్లె శ్యామ్ వైష్ణవి, జెట్టబోయిన రాజు, దూల నరేష్,సొక్కం శ్రీనివాస్,ఉడుత మాధవ్,పల్లె విజయ్, రఘుపతి శ్రీనివాస్, రాజ్,మౌనీష్,శ్రీరామ్ మూర్తి, బయ్య సతీష్, రుద్రగూడెం ఉప సర్పంచ్ ఈర్ల నాగరాజ్, రవీందర్, ఈర్ల రవి, రామ్మూర్తి, పోలుదాసరి రాము, సమ్మెట నిహారిక శ్రీకాంత్ లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## -ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై దృష్టి సారించాలి

## -విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**ములుగు జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ సూచించారు. ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు వీసీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సి పి ఓ ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని, జిల్లా మేనేజర్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఎస్ కృష్ణవేణి, డి ఏ ఓ సురేష్ కుమార్, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి దరఖాస్తు స్వీకరణలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు



**పరకాల, మే 09 (తీన్మార్ న్యూస్):**
శనివారం టిపిసిసి ఎస్సి సెల్ విభాగం చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి అధ్యక్షతన జరిగిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన కమిటీ దరఖాస్తు స్వీకరణ, అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వారు మాట్లాడుతూ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎవరిని నియమించిన అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, పేదల ఎదుగుదలే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## విజయ్ విజయంలో

# పాఠాలు, హెచ్చరికలు!


ప్రజాస్వామ్యంలో ఎంత బలముందో ఎన్నికల ఫలితాల రోజు మనకు అర్థమవుతుంది. కొన్నిసార్లు అద్భుతాలు జరగవచ్చు. అసోం, పశ్చిమ బంగ, తమిళనాడు, కేరళం, పుదుచ్చేరి (యూటీ) అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆ బలాన్ని, అద్భుతాన్ని మన ముందు ఆవిష్కరించాయి. ఈ ఐదు అసెంబ్లీల తాజా ఎన్నికల్లో దిగ్భ్రాంతిని, ఆశ్చర్యాన్ని ఎక్కువగా కలిగించినది తమిళనాడు ప్రజా తీర్పు. రెండు బలమైన పార్టీలు పాతుకుపోయినప్పుడు, అవి ఎంతో కొంత కొంత మంచి చేస్తున్నప్పుడు.. వాటిని ఇంటికి పంపించేసి కొత్తపార్టీని అధికారంలోకి తీసుకురావటం మన దేశ పరిస్థితుల్లో దాదాపు అసాధ్యం. కానీ, తమిళనాడు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో అదే జరిగింది. ద్రవిడ పార్టీల మూస రాజకీయానికి గండిపడింది. ప్రస్తుతమున్న రాజకీయం కొనసాగటం సాధ్యం కాదు, ప్రజలు ఎప్పుడైనా ప్రభుత్వాల జాతకాలను తారుమారు చేయవచ్చు, కొత్త నేతలను, కొత్త పార్టీలనూ తీసుకురావచ్చు.. అన్నది తమిళ ప్రజల తీర్పులోని నిష్కర్ష. ఇది మంచి సంకేతం. అలాంటి హెచ్చరిక లేకపోతే పాతుకుపోయిన పార్టీలు తాము తప్ప ప్రజలకు ఇంకెవరూ గతిలేరని భావించే అవకాశముంది. దాన్నుంచి బయటపడటానికి ఇది మంచి అవకాశం. ఈ దేశ ప్రజాస్వామ్యంలో ఎలాంటి మార్పులు తేవాలి, ప్రజల్లో అసంతృప్తిని ఏ రకంగా తొలగించాలి ఇత్యాది అంశాలపై పార్టీలు ఇకనైనా దృష్టి పెడితే మంచిది. కానీ తమిళ ప్రజాతీర్పులో ప్రమాద ఘంటిక కూడా ఉంది. మంచి పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతున్న పార్టీలను తిరస్కరించి కొత్త పార్టీకి పట్టం గట్టారంటే.. క్షణాల్లో మార్పు రావాలన్న కోరిక ప్రజల్లో కనిపిస్తోంది. ఈ సోషల్ మీడియా యుగంలో తమ జీవితాల్లోనూ అద్భుతాలు జరగాలని కోరుకుంటున్నట్లు కనిపిస్తుంది. వెంటనే మార్పు జరగాలనే కాంక్షతో, తొందరపాటుతో, ఆకాంక్షలు త్వరితంగా నెరవేరటంలేదనే అసంతృప్తితో గనక ఎన్నికల్లో ఓట్లు వేయటానికి ప్రజలు సిద్ధపడితే-- దేశంలో అస్థిరత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి.. ఒకపక్కన అవకాశం, మరోపక్కన ప్రమాదం. దీన్ని కొంచెం లోతుగా అధ్యయనం చేసి పాఠాలు నేర్చుకోవాలి. తమిళనాడులో మైనారిటీలు-- క్రైస్తవులు, ముస్లింలు-- దాదాపు అందరూ విజయ్ పార్టీకి ఓటు వేశారు. అదే విధంగా 20 శాతంగా ఉన్న దళితులూ విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే)కి ఓటు వేసినట్లు అంచనా. సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్న తమిళనాడులో ప్రజలు ఇలా ఓటు వేయటంపై మనం వెంటనే మేలుకోనట్లయితే, మన రాజకీయంలో ఉన్న పొరపాట్లు సవరించుకోనట్లయితే.. మూల్యం చెల్లించుకోకతప్పదు. రాజకీయ పార్టీలు, అందులోనూ సాంప్రదాయ రాజకీయ పార్టీలు -- జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న బీజేపీ, దాని మిత్రపక్షాలు కావచ్చు, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఇతర పార్టీలు కావచ్చు-- యధాలాపంగా ఈ పరిణామాన్ని తీసుకోకూడదు. సమాజంలో అట్టడుగున ఏం జరుగుతున్నదో గమనించాలి. పొరుగు శ్రీలంకలో అలా సరైన సమయంలో గమనించకపోవటం వల్ల ఆ దేశంలో ఏం జరిగిందో చూశాం. ఆ దేశ ప్రజలు ప్రధాన పార్టీలు రెండిటినీ తిరస్కరించి జనతా విముక్తి పెరమున (జేవీపీ) నేత అనూర కుమార దిస్సనాయకేను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అదేవిధంగా, నేపాల్‌లో బాలేంద్రషా. పెద్ద విప్లవంలా పరిణామాలు జరిగాక, అన్ని ప్రధాన పార్టీలనూ ఇంటికి పంపించేసి కొత్తగా వచ్చిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ వేదిక ద్వారా బాలేంద్రషాని ప్రధానమంత్రిని చేశారు. తమిళనాడులోనూ ఆ రకమైన భావజాలం కొంత కనిపిస్తుంది. కానీ అక్కడి పరిస్థితులు వేరు. శ్రీలంకలోగానీ, నేపాల్‌లోగానీ ప్రధాన పార్టీలు ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయి. ఉప్పెనలా ప్రజలు తిరగబడ్డాక జరిగిన ఎన్నికల్లో కొత్త పార్టీలొచ్చాయి. తమిళనాడులో పరిస్థితి అది కాదు. దేశంలోనే సమర్థ పాలన నందిస్తున్నారు, ఆర్థిక ప్రగతి బాగా ఉంది అనుకున్నా తిరస్కరించారంటే.. ప్రజలు చాలావేగంగా జీవితాల్లో మార్పు రావాలని కోరుకోవటం ప్రస్ఫుటమవుతోంది. ప్రజలకు నచ్చచెప్పగలగాలి, మార్పు అంత వేగంగా జరగకపోవచ్చని తెలియచెప్పాలి. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రజలకు భాగస్వామ్యం కల్పించగలగాలి. ఇక ఓట్లకు విజయ్ పార్టీ డబ్బులు పంచినట్లు దాఖలాలు లేవు. మిగతా దక్షిణాది రాష్ట్రాలలో కేరళం మినహాయిస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో వలే తమిళనాడులోని పార్టీలూ పుష్కలంగా డబ్బు పంచుతున్నాయి. డబ్బులున్నవారికే ఎన్నికల్లో సీట్లు ఇస్తున్నాయి. విజయ్ పార్టీ అలా కాదు. డబ్బుల ప్రభావం లేకుండా విజయం సాధించిందని చెబుతున్నారు. ఇది ఆలోచించదగ్గ అంశం. ఆహ్వానించదగ్గ పరిణామం. చిరంజీవి, పవన్ కళ్యాణ్, కమల్ హాసన్ లాంటి వారికి దక్కని విజయం విజయ్ పార్టీకే ఎలా దక్కిందో మనకు తెలుసు అనుకుంటే, మనల్ని మనం మోసం చేసుకోవటమే అవుతుంది. పాతుకుపోయిన పార్టీలు బలంగా ఉన్నప్పుడు, రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఉన్నప్పుడు, మూడవ పార్టీకి మన ఎన్నికల వ్యవస్థలో స్థానం చాలా తక్కువ. కాబట్టి, మూడో పార్టీ గెలవలేక పోవడం ఆశ్చర్యమేమీ కాదు. ఎన్నికల సమయంలో సమాచారం ప్రకారం.. టీవీకే ఒక ప్రభావశీల పార్టీగా ఉంటుందిగానీ, ఎన్నికల్లో గెలిచే స్థాయి దానికి ఉండదని భావించాను. అసలు ప్రధాన పార్టీలనే పక్కనపెట్టి టీవీకే విజయం సాధించే అవకాశం వస్తుందని ఊహించలేదు. సకల జీవన రంగాలలో మార్పు వేగంగా రావాలనే ప్రజల ఆరాటానికి టీవీకే సంచలన విజయం ఒక సంకేతం. సాంప్రదాయ రాజకీయాలు ఉన్నవి ఉన్నట్లు కొనసాగిస్తే, అంటే, డబ్బు, కులం వంటివి తప్ప.. సామర్థ్యం, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటం, మౌలిక మార్పులు తేవటం మాకు అనవసరం అనే రకంగా వ్యవహరిస్తే-- ఇక కాలం చెల్లినట్లే. అయితే అక్కడి ప్రజలతో నేరుగా మాట్లాడకుండా, మనం కచ్చితంగా ఇది ఏ స్థాయిలో మార్పు అనేది చెప్పలేం. ఆర్థిక ప్రగతి, పారిశ్రామికీకరణతోపాటు పట్టణీకరణ అధికంగా ఉన్న రాష్ట్రం తమిళనాడు. పట్టణీకరణ అధికంగా ఉన్న చోట ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పన, సంపద సృష్టి ఉంటాయి. అందువల్ల, రాజకీయంలో కొంత పరిణతికి అవకాశముంటుంది. మరి అలాంటి రాష్ట్రంలో ప్రజలు మరింత వేగంగా మార్పును కోరుకుంటున్నారు!. ముఖ్యంగా యువత, దళితులు, మైనారిటీలు, అట్టడుగువర్గాలు శీఘ్ర మార్పు కోరుతున్నాయి. అంత అద్భుతాన్ని కేవలం రోజుల్లో చేసే శక్తి ఎవరికీ లేదు. లాటరీలో మీకు అర్జంటుగా డబ్బులొస్తే కోటీశ్వరులు కావచ్చు గానీ, అకస్మాత్తుగా అందరినీ మిలియనీర్లను చేసే శక్తి ఎవరికీ లేదు. ఆర్థిక ప్రగతి రావాలంటే సమాజం కష్టపడవలసిందే. క్రమక్రమంగా మాత్రమే జీవన ప్రమాణాలు పెరుగుతాయి. దానికి ప్రజల్ని తయారుచేయాలి. మార్పు సాధనలో భాగస్వాముల్ని చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లోని 'అమ్మ ఒడి'తో సహా దక్షిణాదిన ఇతర రాష్ట్రాల్లోని సంక్షేమ పథకాలన్నిటినీ గుదిగుచ్చి కాస్త అటూఇటుగా తమిళనాడులో టీవీకే కొత్తగా ప్రకటించింది. అదేవిధంగా, మహిళలకు తలసరి నెలకు రూ.2500, పుట్టిన బిడ్డకు ఉంగరం, పెళ్లి చేసుకునే అమ్మాయిలకు 8 గ్రాముల బంగారం, నిరుద్యోగభృతి వంటివి ఉన్నాయి. తమిళనాడులో సంక్షేమ పథకాలను చాలాకాలంగా డీఎంకే, ఏఐడీఎంకే ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. తాయిలాలను ఇస్తున్నా, ప్రస్తుత సాంప్రదాయ రాజకీయం మీద విరక్తిని ప్రజలు ప్రదర్శించారు. బలంగా పాతుకుపోయిన సాంప్రదాయ పార్టీలు తమ అహంకారాన్ని ఇకనైనా వీడాలి. పాతపద్ధతుల్ని కొనసాగిస్తూ ప్రజలు తమను కాదని ఎక్కడికి పోతారులే అనుకుంటే.. ప్రమాదానికి, అస్థిరత్వానికి దారితీయవచ్చు. ఏ మార్పుని ఎందుకు తీసుకురావాలి అనే శోధన పార్టీల్లో చిత్తశుద్ధితో జరగాలి. డీఎంకే, ఏఐఏడీఎంకేపై ఇంత వ్యతిరేకత ఉందన్న సంగతి ఎన్నికల ముందు ఎవరూ గమనించలేదు. అయితే ఆ రెండు పార్టీలూ తుడిచిపెట్టుకుపోలేదు. డీఎంకే, అన్నాడీఎంకే కంటే టీవీకే కొంత ఎక్కువగా 30శాతానికి పైగా సాధించింది. కచ్చితంగా ఈ దేశంలో మనకు తెలియనిది జరుగుతోంది. ప్రజాస్వామ్యం అన్నా, ప్రజలు అన్నా, ఎన్నికలు అన్నా మనకు గౌరవం పెరగాలి. రెండో కంటికి తెలియకుండా, ఎవరూ ఊహించకుండా, ప్రజలు ఇంత నిశ్శబ్దంగా, డబ్బును, సాంప్రదాయ రాజకీయాన్ని పక్కనపెట్టి ఓట్లు వేస్తారని ఎవరూ ఊహించివుండరు. అంటే, ప్రజలకి ఎన్నికలనాడు ఎంతో బలముంది. అభిలషించిన మార్పుని పూర్తి శాంతియుతంగా, ఏ హింస లేకుండా, నిశ్శబ్దంగా ప్రజలు సాధించగలుగుతున్నారటానికి తమిళనాడు గొప్ప ఉదాహరణ. అదేవిధంగా, అసంతృప్తి, శరవేగంగా మార్పు రావాలనే కోర్కె ఉంది. శరవేగంగా అంత మార్పు తేవటం ఎవరికీ సాధ్యం కాదు. కాబట్టి పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థలో దళితులు, యువతకు ఎలా భాగస్వామ్యం కల్పించాలి, వారి అసంతృప్తికి, ఆకాంక్షలకు ఎలా వ్యక్తీకరణను ఇవ్వాలి, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిని ఎలా సాధించాలి?.. అనేవి రాజకీయ వ్యవస్థ పట్టించుకోవాల్సి ఉంది.

# బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి..

## హెజ్‌బొల్లా సీనియర్ కమాండర్ హతం..



అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ మాత్రం లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తూనే ఉంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తోంది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ఇజ్రాయెల్ మాత్రం లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తూనే ఉంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తోంది. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా సీనియర్ కమాండర్ మాలెక్ బల్లోట్ హతమయ్యారు. ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ధ్రువీకరించినట్టు తెలుస్తోంది  లెబనాన్ దక్షిణం, తూర్పు ప్రాంతాలలో జరిగిన వైమానిక దాడులలో కనీసం 11 మంది మరణించారని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. హెజ్‌బొల్లాకు బాగా పట్టు ఉన్న బీరుట్ దక్షిణ శివారు ప్రాంతంలోని ఘోబేరిని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడి చేశాయని లెబనాన్ ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. కాగా, హెజ్‌బొల్లా రద్వాన్ దళాల కమాండర్‌ను తమ సైన్యం లక్ష్యంగా చేసుకుందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు రద్వాన్ నాయకులు సమావేశం నిర్వహిస్తున్న అపార్ట్‌మెంట్‌పై ఈ దాడి జరిగింది . దాడి అనంతరం శిథిలాలతో నిండిన ఒక భవనాన్ని, తమ సామానులతో ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్తున్న ప్రజలను చూసినట్టు అంతర్జాతీయ మీడియా విలేకరి పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ ఇజ్రాయెల్.. లెబనాన్ దక్షిణ ప్రాంతంపై, పదేపదే బాంబు దాడులు చేస్తోంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ సైనికులపై హెజ్‌బొల్లా దాడులు చేస్తోంది.




లండన్, మే 7: పక్షవాతం వల్ల మాట పడిపోయినవారు, మంచానికే పరిమితమైనవారు ఇతరులకు తమ ఆలోచనలను చేరవేసే వీలు కల్పించే 'బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్ఫ్ష?స(బీసీఐ)'లను అభివృద్ధి చేస్తున్న న్యూరాలింక్ సంస్థ మరో కీలకమైన అడుగు వేసింది! ఆయా ఇంప్లాంట్లను మెదడులో అమర్చడానికి ఎదురవుతున్న పెనుసవాల్‌ను అధిగమించే సరికొత్త సర్జరీ రోబోను అభివృద్ధి చేసింది. మెదడులోని ఏ భాగానికైనా, ఏ మూలకైనా అత్యంత జాగ్రత్తగా, ఏ రక్తనాళానికీ దెబ్బ తగలకుండా వెళ్లి ఆయా బ్రెయిన్-ఇంప్లాంట్లను అమర్చే రోబో ఇది. మెదడులోని నరాలు అత్యంత సున్నితంగా.. వెంట్రుక కన్నా సన్నగా ఉంటాయి! సర్జరీ సమయంలో ఏ మాత్రం తేడా వచ్చినా.. నరాలు దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం రావొచ్చు. రక్తస్రావమై, అది గడ్డకట్టి పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. శాశ్వతవైకల్యానికి గురయ్యే ముప్పు పొంచి ఉంటుంది. అందుకే 'బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్' ఇంప్లాంట్లను (చిప్‌లను) ఎలాంటి సమస్యా లేకుండా మెదడులో అమర్చడానికి న్యూరాలింక్ దీన్ని తయారుచేసింది. ఈ చిప్‌లను మెదడులోని మోటార్ కార్టెక్స్ భాగంలో అమరుస్తారు. ఈ చిప్‌లలో సూక్ష్మ దారాల్లాంటి థ్రెడ్స్ ఉంటాయి. ఈ థ్రెడ్స్‌పై అనేక సెన్సర్లు (ఎలకో?ట్రడ్స్.. ఇలాంటి ఎలకో?ట్రడ్స్ ఒక్కో చిప్‌లో 1000కి పైగానే) ఉంటాయి. వాటిని ఈ రోబో జాగ్రత్తగా మెదడులో నిర్ణీత భాగానికి తీసుకెళ్లి అమరుస్తుంది. నిపుణుడైన బ్రెయిన్ సర్జన్ సైతం ఆ థ్రెడ్స్‌ను ఒక్కొక్కటిగా అమర్చాలంటే అందుకు కొన్ని గంటల సమయం పడుతుంది. కానీ, ఆ పనిని ఈ రోబో అతి తక్కువ సమయంలో, అత్యంత సమర్థంగా చేయగలదు. అలా చేయడానికి వీలుగా దీంట్లో ఎనిమిది కెమెరాలు ఉంటాయి. ఆ కెమెరాలను, ఓసీటీ (ఆప్టికల్ కొహెరెన్స్ టోమోగ్రఫీ) స్కానర్లను, రియల్ టైమ్ నావిగేషన్‌ను ఉపయోగించుకుని ఇది ఎలకో?ట్రడ్స్‌ను మెదడులో కావాల్సిన భాగానికి నేర్పుగా పంపిస్తుంది. ఎలకో?ట్రడ్‌ను లోపలికి పంపించేటప్పుడు ఏదైనా రక్తనాళం అడ్డొస్తే.. రోబో తనంతతానుగా దారి మార్చి, ఆ రక్తనాళాన్ని ఏ మాత్రం తగలకుండా పక్కనుంచి వెళ్తుంది. ఇలా వెళ్లడానికి ఈ రోబో 'ఫైవ్ యాక్సిస్' సిస్టమ్‌ను ఉపయోగిస్తుంది. సర్జరీలు చేసే రోబోల కదలికలు సాధారణంగా మూడు వైపులకు (త్రీ-యాక్సిస్) మాత్రమే ఉంటాయి. కుడి, ఎడమలకు.. ముందు, వెనుకలకు.. కిందికి, పైకి. కానీ, ఈ రోబో చేతికి 'టిల్ట్ (వంగడం)', 'రొటేట్ (తిరగడం)' అనే మరో రెండు కదలికలు కూడా ఉంటాయి. దీనివల్ల అవసరమైన కోణంలో వంగి వెళ్లగలదు. మెదడులో లోతైన, కష్టతరమైన భాగాలకు కూడా సురక్షితంగా వెళ్లగలదు. న్యూరాలింక్ అభివృద్ధి చేసిన ఈ రోబో గురించి.. ఎలన్ మస్క్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.




రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడు రోజుల కాల్పుల విరమణ (జమ్ఘుంవటఆతీవ) ఒప్పందం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ.. ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్..రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడు రోజుల కాల్పుల విరమణ (జమ్ఘుంవటఆతీవ) ఒప్పందం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజాగా కీలక ప్రకటన చేశారు  తన అభ్యర్థన మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ నిర్ణయం తీసుకున్నారని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. సుదీర్ఘంగా సాగుతున్న ఈ యుద్ధం ముగింపునకు ఇది ఆరంభం అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. శని, ఆది, సోమవారాల్లో ఈ రెండు దేశాల మధ్య ఎలాంటి కాల్పులూ ఉండవని ట్రంప్ ప్రకటించారు. అలాగే వెయ్యి మంది చొప్పున యుద్ధ ఖైదీలను ఇరు దేశాలు పరస్పరం బదిలీ చేసుకుంటాయని తెలిపారు 'రష్యాలో శనివారం నాడు విక్టరీ డేను జరుపుకుంటారు . రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలపై విజయానికి ప్రతీకగా రష్యా ఈ విక్టరీ డేను నిర్వహిస్తుంది. అలాగే ఉక్రెయిన్ కూడా ఈ విక్టరీ డేను సెలబ్రేట్ చేసుకుంటుంది. ఇరు దేశాల అధినేతలు మూడు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించారు. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపునకు చర్చలు జరుగుతున్నాయి. అవి సత్ఫలితాలను ఇవ్వొచ్చు' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎస్ రామ కృష్ణా రావు తెలిపారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, సెన్సస్, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాలలో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కు ఒక్క రోజే మిగిలి ఉండడంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిఎస్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పౌర సరఫరాలు, విద్యా, డిఆర్డీఓ తదితర అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సెన్సెస్ పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణా సమావేశాలు నిర్వహించి సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బడే నాగజ్యోతి



**తాడ్వాయి, మే 09 (తీన్మార్ న్యూస్):**
ములుగు నియోజకవర్గం తాడ్వాయి మండలం కన్నేపల్లి గ్రామానికి పాయం నాగేందర్ వెడ్స్ సుస్మిత ల వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్ ఊరట్టామ్ సర్పంచ్ కొవ ంరం శైలజ, జిల్లా నాయకులు జగదీష్, మండల మాజీ యూత్ అధ్యక్షుడు కోట సురేష్ గౌడ్, మాజీ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల మహేష్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు కొమరం సిద్దు బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**–టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**



**ఆసిఫాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్):**
యువత సమాజ సేవలో నిరంతరం ముందుండాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జే) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని వారసంత సందర్భంగా యు బీ వై ఫౌండేషన్ అధ్యక్షులు ఉబెద్ బీన్ యాహియా (తారిఖ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి తారిఖ్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్లుగా అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా సామాజిక బాధ్యతను చాటుకోవాలని ఆయన సూచించారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు బీ వై ఫౌండేషన్ అధ్యక్షులు ఉబెద్ బీన్ యాహియా, యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు మెహరాజ్ హుస్సేన్, తహేర్, అబ్దుల్ అఖిబ్, ఉమర్ అఫ్ఫారి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**–జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**–స్వీయ జనగణన, విద్యా వారోత్సవాలపై ప్రత్యేక దృష్టి**



**హన్మకొండ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన, విద్యా వారోత్సవాల నిర్వహణపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వీయ గణనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూలి, జిల్లాలో జనగణన స్వీయ నమోదు ప్రక్రియను సోమవారం సాయంత్రం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ వారంలో సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ను ఆదేశించారు. అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.ధాన్యం సేకరణ అనంతరం వెంటనే మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ వ్యవస్థలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, డిసిఓ సంజీవ రెడ్డి, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, విద్యాశాఖ, మునిసిపల్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యుమరేషన్ వివరాలు వెంటనే నమోదు చేయాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
2027 జనగణనలో భాగంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ స్వీయ జనగణనకు ఈ నెల 10వ తేదీ రాత్రి 12 గంటల వరకు మాత్రమే అవకాశం ఉన్నందున, వరంగల్ జిల్లా ప్రజలందరూ తప్పనిసరిగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ప్రజలు ఇంటి వద్ద నుంచే సులభంగా హ్ట్ట్ప్స్://సె.సెన్సస్.గోవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా స్వీయ గణన పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని, తమకు నచ్చిన భాషను ఎంపిక చేసుకుని కుటుంబ వివరాలను నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఈ స్వీయ జనగణన కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగియనున్నందున, ఇంకా నమోదు చేయని వారు వెంటనే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముందుగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి స్థాయి జనగణన చేపడతారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు. దేశ ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పన, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, వనరుల సమర్థవంతమైన పంపిణీకి జనగణన అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారు కూడా తమ ప్రస్తుత నివాసం నుంచే వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనగణన సందర్భంగా కుటుంబానికి సంబంధించిన పూర్తి మరియు సరైన వివరాలను అందించాలని ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం జనాభా లెక్కల కోసం మాత్రమే వినియోగించబడుతుందని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యాక ఎన్యుమరేషన్ ఐడి లభిస్తుందని, ఆ ఐడీ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు. స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున, జిల్లా ప్రజలందరూ బాధ్యతగా పాల్గొని ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.

# గ్రామంలో బొడ్రాయి నాభి శిలా పండుగ

**ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**సూర్యాపేట, మే 09 (తీన్మార్ న్యూస్):**



పెన్ పహాడ్ మండలంలోని చిన్నగారకుంట తండ గ్రామంలో బొడ్రాయి నాభి శిలా పండుగ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ. ఈ కార్యక్రమంలో చిన్నగార కుంట తండా సర్పంచ్ వసంత శ్రీను నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న గౌడ్, పందిరి మల్లేష్ గౌడ్, వార్డ్ మెంబర్ నగేష్, నారాయణ, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణ రెడ్డి, ధరావత్ సూర్యం, పెద్దగారకుంట గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, సెక్రటరీ శ్యామకూరి శ్రీధర్, శాలిగౌరారం మండల నాయకులు రామాంజనేయులు, బత్తిని శంకర్, ఓయూ జేఏసి నాయకులు మోతీలాల్, భీమానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పలువురి వివాహాలకు హాజరైన కుంజా సూర్య



**ఏటూరునాగారం, మే 09 (తీన్మార్ న్యూస్):**
ఏటూరునాగారం మండలం శివపురం గ్రామానికి చెందిన గద్ద గణేష్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ముళ్ళకట్ట రాంపూర్ గ్రామానికి చెందిన యూత్ నాయకుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు,గోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**


**వరంగల్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్):**
జనగణన-2027లో భాగంగా నిర్వహించనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఐఎంఏ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రాంరెడ్డి , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ వో విజయలక్ష్మి, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. మే 10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ జనగణన ఎన్యుమరేషన్ ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం లో కూడా జనగణన ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా వారు పేర్కొన్నారు. ఐ ఎం ఏ హాల్ నుండి పోచమ్మ మైదానం వరకు జనగణన పై నిర్వహించిన అవగాహన ర్యాలీ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ జి. సంధ్య రాణి, టి ఆర్ వో విజయలక్ష్మి, జెడ్పిసిఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, మండలాల తాసిల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది , ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
వేసవి ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోత, వడదెబ్బతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో 40- 45డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ పేర్కొంటోంది. ఉక్కపోత, అధిక ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఏసీలు, కూలర్ల కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. ధనవంతులు ఏసీలు కొనుగోలు చేస్తుండగా, పేద, మధ్య తరగతి ప్రజలు కూలర్లు కొనుగోలు చేసేందుకు షాపుల వద్ద బారులు తీరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం, గాజులరామారం, దుండిగల్, నిజాంపేట కొంపల్లి, సుచిత్ర, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల వారు తమ స్థాయికి తగ్గట్లుగా కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఇవే కాకుండా ప్రధాన రోడ్లు, కూడళ్ల వద్ద విక్రయిస్తున్న మట్టి కుండల కొనేందుకు ఆశక్తి కనబరుస్తున్నారు. ఏసీల కన్నా కూలర్ల రేట్లు తక్కువగా ఉండడం, స్వచ్ఛమై గాలి వీయడం వలన ఎక్కువ మంది ఎయిర్ కూలర్ల కొనేందుకు ఆశక్తి చూపుతున్నారు. ఇవి గాలిలోని వేడిని తీసుకొని చల్లని, స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ కూలర్లపైనే ఆధారపడుతున్నారు. నేడు రకరకాల కంపెనీల కూలర్లు అందుబాటు ఉన్నాయి. సైజును బట్టి, కంపెనీ బ్రాండ్‌లు రేట్లు రకరకాలుగా ఉన్నాయి. సింపనీ, బజాజ్, సాన్‌సూయ్, విగార్డ్, వంటి కంపెనీల బ్రాండ్‌లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కూలర్ల రకాలు: పర్సనల్ కూలర్: రూము సైజును బట్టి అమర్చుకొనేందుకు వీలుగా నేడు మార్కెట్‌లోకి రకరకాల కూలర్లు అందుబాటులోకి ఉన్నాయి. కూలర్లు ముఖ్యంగా నాలుగు రకాలుగా ఉంటాయి. వాటిలో పర్సనల్ కూలర్ ఒకటి. దీనిని చిన్న సైజు గదుల్లో అమర్చుకొనేందుకు వీలుగా ఉంటాయి. వీటినుంచి స్వచ్ఛమైన గాలి, గది అంతా చల్లదనాన్ని ఇస్తుంది. తక్కువ విస్తీర్ణం ఉండే గదుల్లో త్వరగా కూల్‌చేస్తాయి. టవర్ కూలర్: ఎక్కవ విస్తీర్ణం ఉంటే టవర్ కూలర్‌ను ఉపయోగించాలి. ఈకూలర్ గాలిని నిలువుగా వెదజల్లుతుంది. ఫ్యాన్, వాటర్ కాంబినేషన్‌లో వేడిని పీల్చుకొని చల్లటి గాలినిస్తుంది. టవర్‌కూలర్ శబ్దంకూడా ఎక్కువగా ఉండదు. వేడిని పీల్చుకొని చల్లని గాలిని ఇచ్చే సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. విండ్ కూలర్.. విండ్‌కూలర్స్ కిటికీల దగ్గర అమర్చుకొంటారు. దీని బాడీ బయట, కూలర్ ముందు భాగం లోపల ఉంటుంది. అందువల్ల గదిలో దీనికి ప్రత్యేక స్థలం కేటాయించాల్సిన అవసరం లేదు. పర్సనల్ కూలర్‌కన్నా మెరుగ్గా పనిచేస్తుంది. మెయింట్‌నెన్స్ కాస్త ఎక్కువ. ధర కూడా ఎక్కువే. మిగిలిన వాటితో పోలిస్తే తక్కువ విద్యుత్ ఖర్చు అవుతుంది. డెస్టర్ కూలర్: ఉష్ణోగ్రత అధికం, గాలిలో తేమ శాతం తక్కువగా ఉండే ప్రాంతల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసినవి డస్టర్ కూలర్స్. నీటి నుంచి వేడిని తీసుకొని చల్లటి గాలులు అందిస్తుంది. ఎడారి ప్రాంతానికి ఇవి బాగా సరిపోతాయి.

## హైవేపై రోడ్డు ప్రమాదం.. ఆ పక్కనే కనిపించిన సూసైడ్ నోట్.. ఓపెన్ చేయగా..





**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
సాధారణంగా మద్యం తాగి ఆటో నడిపే వారిని చూసాం.. కానీ ఇక్కడో ఆటో డ్రైవర్ మాత్రం అందుకు బిన్నంగా ఎలుకల మందు తాగి ఆటో నడిపాడు. అవును వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం. విషం శరీరమంతా పాకడంతో నియంత్రణ కోల్పోయి రోడ్డుపై ఆరబోసిన వరికుప్పలను ఢీకొట్టి బోల్తా పడ్డాడు. ఇంతకు అతను ఎలుకల మందు ఎందుకు తాగాడో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. హైవేపై రోడ్డు ప్రమాదం.. ఆ పక్కనే కనిపించిన సూసైడ్ నోట్.. ఓపెన్ చేయగా.. సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న ఒక రోడ్డు ప్రమాదం వెనుక దిగ్భ్రాంతికరమైన ఆత్మహత్యా యత్నం కోణం వెలుగులోకి వచ్చింది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ ఆటో డ్రైవర్, ప్రాణాంతకమైన ఎలుకల మందు తాగి ఆటో నడిపి చివరకు హైవేపై ప్రమాదానికి గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. చౌటకూర్ సమీపంలోని నేషనల్ హైవే 161 పై వేగంగా ప్రయాణిస్తున్న ఒక ఆటో, రహదారిపై ఆరబోసిన వరి కుప్పలను బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఆటో అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. తొలుత ఇది సాధారణ ప్రమాదమని భావించినప్పటికీ, అసలు విషయం తెలిసి స్థానికులు విస్మయానికి గురయ్యారు. అయితే డ్రైవర్ ఆటో నడపడానికి ముందే ఎలుకల మందు సేవించినట్లు సమాచారం. డ్రైవింగ్ చేస్తుండగానే మందు ప్రభావంతో అతను అపస్మారక స్థితికి వెళ్లడంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి వరి కుప్పలను ఢీకొట్టాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే బాధితుడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతన్ని పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. ఇక సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ప్రమాద స్థలంలో పోలీసులకు ఒక సూసైడ్ నోట్ లభ్యమైంది. అందులో కొందరి వ్యక్తుల పేర్లు రాసి, తన చావుకు వారే కారణమని బాధితుడు పేర్కొన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ సూసైడ్ నోట్‌లో ఉన్న వ్యక్తులు ఎవరు? వారితో డ్రైవర్‌కు ఉన్న గొడవలేంటి? అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

# హైదరాబాదీలకు బిగ్ అలర్ట్..

## ఆదివారం ఈ రూట్‌టలో ట్రాఫిక్ ఆంక్షలు.. ఇదిగో పూర్తి వివరాలు




**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
హైదరాబాద్ ప్రజలకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులకు కీలక సూచనలు జారీ చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ సభ నేపథ్యంలో మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నట్టు తెలిపారు. కాబట్టి వాహనదారులు ఈ ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించనున్న ప్రధాని మోదీ బహిరంగ సభ నేపథ్యంలో మల్కాజిగిరి పోలీసులు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మే 10న మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. బేగంపేట నుంచి సంగీత్ జంక్షన్ వైపు వెళ్లే వాహనాలు పారడైజ్-పాట్నీ-క్లాక్‌టవర్--సంగీత్ మార్గాన్ని వినియోగించాలని పోలీసులు సూచించారు. అదే విధంగా సంగీత్ నుంచి బేగంపేట వైపు వచ్చే వాహనాలకు కూడా ఇదే మార్గాన్ని అనుమతించనున్నారు. ఇక బేగంపేట నుంచి తిరుమలగిరి వెళ్లే వాహనాలు ఫ్లైఓవర్లు-సెయింట్ జాన్స్ రోటరీ-షెనాయ్ నర్సింగ్ హోం-ఏఓసీ సెంటర్-కేవీ-తిరుమలగిరి మార్గంలో వెళ్లాలని సూచించారు. తిరుమలగిరి నుంచి బేగంపేటకు వచ్చే వాహనాలకు కూడా ఇదే మార్గం గుండా వెళ్లాలని సూచించారు. ఇక బాలానగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలను బాలానగర్ జంక్షన్-ఫతేనగర్-అమీర్‌పేట్-పంజాగుట్ట-బేగంపేట మార్గం వైపు మళ్లించనున్నారు. ప్రత్యామ్నాయంగా పంజాగుట్ట-బేగంపేట-రసూల్‌పురా జంక్షన్-మినిస్టర్స్ రోడ్-రాణిగంజ్-సికింద్రాబాద్ మార్గాన్ని వినియోగించుకోవచ్చని పోలీసులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి తిరుమలగిరి వెళ్లే వాహనాలు క్లాక్‌టవర్-సంగీత్- సెయింట్ జాన్స్ రోటరీ-షెనాయ్ నర్సింగ్ హోం-ఏఓసీ-కేవీ-తిరుమలగిరి మార్గంలో వెళ్లాలని సూచించారు. సికింద్రాబాద్ నుంచి బోయిన్‌పల్లి వెళ్లే వాహనాలు క్లాక్‌టవర్-పాట్నీ-పారడైజ్-సీటీఓ-బోయిన్‌పల్లి మార్గాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే ట్యాంక్‌బండ్ నుంచి తిరుమలగిరి వెళ్లే వాహనాలు పారడైజ్-సీటీఓ-తాడ్‌బండ్-డైమండ్ పాయింట్-బోయిన్‌పల్లి మార్కెట్-తిరుమలగిరి మార్గం వైపు మళ్లించబడతాయని తెలిపారు. భారీ వాహనాలు, ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పరేడ్ గ్రౌండ్స్ వైపు వెళ్లే రహదారులను వీలైనంతవరకు నివారించాలని పోలీసులు సూచించారు. ప్రజలు మెట్రో రైలు సేవలు, ఇతర ప్రజారవాణా సౌకర్యాలను వినియోగించాలని కోరారు. మల్కాజ్‌గిరి నూతన సీపీ సుమతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి పర్యటనకు భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మొత్తం 2 వేల మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించినట్లు కమిషనర్ తెలిపారు. అనుమతి లేని వ్యక్తులను పరిమిత ప్రాంతాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. సభా ప్రాంగణం, చేరుకునే రహదారులు, వాహనాల తనిఖీ కేంద్రాలు, పార్కింగ్ ప్రాంతాలన్నీ సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని పేర్కొన్నారు. సీసీటీవీ ఫీడ్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాంబ్ డిస్పోజల్ బృందాలతో యాంటీ సబోటేజ్ తనిఖీలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. వేగవంతమైన సమాచార మార్పిడికి వీఎచ్‌ఎఫ్ సెట్లు అందజేసినట్లు చెప్పారు. ప్రవేశ ద్వారాల వద్ద ఆధునిక భద్రతా స్కానర్లు ఏర్పాటు చేయగా, బాంబ్ స్క్వాడ్లు, స్నిఫర్ డాగ్ బృందాలు మోహరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తుండగా, ఎలక్ట్రానిక్ పరికరాల తనిఖీల కోసం సాంకేతిక బృందాలను కూడా నియమించినట్లు కమిషనర్ వివరించారు.

# వ్యాపార సంస్థలకు బిగ్ అలర్ట్..

## హైదరాబాద్‌లో కొత్త తరహా మోసాలు..

## జాగ్రత్తగా ఉండకపోతే అంతే..



**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
ఈజీ మనీ కోసం అలవాటు పడిన కేటుగాళ్లు జనాలను మోసం చేసేందుకు రోజురోజుకూ కొత్త కొత్త వ్యూహాలను రచిస్తున్నారు. జనాలు కూడా వాటిని గుడ్డిగా నమ్మి మోసపోతున్నారు. తాజాగా అలాంటి ఘటనే హైదరాబాద్ నగరంలో వెలుగు చూసింది. ఈడీ అధికారులమంటూ డబ్బులు కాజేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు కేటుగాళ్లను పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్ నగరంలో ఈడీ అధికారులమంటూ ఇద్దరు వ్యక్తులు బులియన్ సంస్థ ప్రతినిధులను బెదిరించి డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించిన ఘటన సంచలనం రేపింది. సనత్‌నగర్‌లోని ఓ బులియన్ కంపెనీని లక్ష్యంగా చేసుకుని ఈ మోసయత్నం జరిగినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సనత్‌నగర్‌లో ఉన్న వింధ్య బులియన్ కంపెనీ' కార్యాలయానికి ఇటీవల ప్రసాద్ అలియాస్ శశి అనే వ్యక్తి వెళ్లాడు. తాను ఈడీ అధికారి అని పరిచయం చేసుకున్నాడు. ఢిల్లీలో సంస్థపై పలు కేసులు నమోదయ్యాయని, వాటి విచారణ జరుగుతోందని కంపెనీ ప్రతినిధులకు చెప్పాడు. అనంతరం పవన్ అనే మరో వ్యక్తిని కార్యాలయానికి తీసుకొచ్చాడు. ఈ ఇద్దరూ కలిసి సంస్థ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కేసులను సెటిల్ చేస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే మొబైల్ ఫోన్‌లో ఆన్‌లైన్ ఫిర్యాదుల మాదిరిగా కొన్ని పత్రాలు చూపించి అవే అసలు కేసులని నమ్మించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన సంస్థ సిబ్బంది వివరాలు పరిశీలించగా.. చూపించిన ఫిర్యాదులు నకిలీవని గుర్తించారు. దీంతో వెంటనే సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. వాళ్లు నకిలీ అధికారులని తెలుసుకొని ఇద్దరి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరిలించారు. నిందితులు గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డారా? ఇతర వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మందు కొడుతున్నారా?

## సిగరెట్ తాగుతున్నారా? అయితే జర భద్రం



**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
పోలీసుల ఈ మెరుపు దాడులతో మందుబాబులు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్ల పక్కన, అపార్ట్‌మెంట్ సెల్లార్లలో సిట్టింగ్‌లు వేసే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసుల ఈ నిర్ణయంపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై తిరిగే.. పబ్లిక్ ప్లేస్‌లలో మందు కొడుతూ, సిగరెట్లు తాగుతూ హల్చల్ చేస్తున్న వారిపై హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా నగరవ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పోలీసులు భారీగా కేసులు నమోదు చేశారు. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 110 మందిని అదుపులోకి తీసుకొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించడం, ధూమపానం చేయడం వల్ల సామాన్య ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీంతో సీరియస్ అయిన పోలీసులు రంగంలోకి దిగారు. ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, పార్కులు మరియు నిర్మానుష్య ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన 110 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పట్టుబడ్డ వారిలో యువత ఎక్కువగా ఉండటంతో వారికి స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. బహిరంగ ధూమపానానికి సంబంధించి జరిమానాలు విధించడమే కాకుండా, పదే పదే తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం. ప్రజలకు అసౌకర్యం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుంది. నగర విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అంటున్నారు పోలీసు అధికారులు. పోలీసుల ఈ మెరుపు దాడులతో మందుబాబులు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్ల పక్కన, అపార్ట్‌మెంట్ సెల్లార్లలో సిట్టింగ్‌లు వేసే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీసుల ఈ నిర్ణయంపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై తిరిగే మహిళలు ఈ చర్యల వల్ల భద్రత పెరుగుతుందని భావిస్తున్నారు.

# మొగుడు పెళ్ళాం మధ్య గొడవ.. సర్దిచెప్పడానికి

# వచ్చిన అత్త.. కాసేపటికే తలుపు వేసి..

**హైదరాబాద్: మే 09 (తీన్మార్ న్యూస్):**
తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో తీవ్ర కలకలం రేపిన ఘటన ఇది. మద్యం మత్తుకు బానిసైన ఓ అల్లుడు, గొడవలు సర్దుబాటు చేసేందుకు వచ్చిన అత్తపైనే అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్సాన్‌పల్లి నుంచి వచ్చిన బాధితురాలు వట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడు మహ్మద్ గరీబ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తు మనుషులను ఎలా మృగంగా మారుస్తుందో ఈ ఘటన మరోసారి రుజువు చేసింది. మొగుడు పెళ్ళాం మధ్య గొడవ.. సర్దిచెప్పడానికి వచ్చిన అత్త.. కాసేపటికే తలుపు వేసి.. మద్యం మత్తు మనిషిని మృగంగా మార్చేస్తోంది.. బంధాలు, అనుబంధాలను మరిచి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తోంది. అచ్చం ఇలాంటి ఘటనే తెలంగాణలో కలకలం రేపింది.. అత్తపై అల్లుడు అత్యాచారం ఘటన సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలంలో వెలుగుచూసింది. వరుసకు తల్లి కావాల్సిన అత్తపైనే ఓ కిరాతక అల్లుడు కన్నేశాడు. గొడవలు సర్దుబాటు చేయడానికి వచ్చిన అత్తపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మద్యానికి బానిసైన ఆ కీచకుడి ఉన్మాదానికి ఒక కుటుంబం బలైపోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వట్‌పల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామానికి చెందిన మహ్మద్ గరీబ్ అనే వ్యక్తి గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు.. రోజూ తాగొచ్చి భార్య ఫాతిమాతో గొడవ పడటం అతనికి అలవాటుగా మారింది. అయితే.. భార్యాభర్తల మధ్య గొడవలు మితిమీరడంతో.. గొడవను సర్దుబాటు చేసేందుకు అక్సాన్‌పల్లి నుంచి అత్తగారు ఖాదిరాబాద్‌కు వచ్చారు. ఇద్దరికీ నచ్చజెప్పి కాపురాన్ని చక్కదిద్దాలని ఆమె ప్రయత్నించారు.. అయితే, ఆ సమయంలో కూడా మద్యం మత్తులో ఉన్న మహ్మద్ గరీబ్.. భార్యను బయటకు నెట్టేశాడు. అనంతరం అత్తను బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి, లోపల గడియ పెట్టి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు.. ఈ ఘటనతో షాక్‌కు గురైన బాధితురాలు.. వెంటనే వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పోలీసులను ఆశ్రయించింది. తనపై జరిగిన అఘాయిత్యం గురించి పోలీసులకు వివరించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు వట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు మహ్మద్ గరీబ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.. మరోవైపు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# హోటల్ స్టైల్ మైసూర్ మసాలా దోశ..

దోశలంటే ఎవరికి ఇష్టం ఉండదు? అందులోనూ మైసూర్ మసాలా దోశ అంటే ఆ క్రేజ్ వేరు. పైన బంగారు రంగులో కరకరలాడే క్రిస్పీ పొర, లోపల వెన్నలాంటి మృదుత్వం, నాలికను తాకే ఆ ఘాటైన ఎర్ర కారం, మధ్యలో నోరూరించే బంగాళాదుంప మసాలా.. అబ్బో ఈ కాంబినేషన్ తలుచుకుంటేనే ఆకలి మొదలవుతుంది. సాధారణంగా ఇలాంటి పర్ఫెక్ట్ దోశ తినాలంటే మనం హోటల్ కి లేదా రెస్టారెంట్ కి వెళ్లాలని అనుకుంటాం. కానీ అసలైన మైసూర్ మసాలా దోశ రుచి రహస్యం తెలిస్తే, మీ వంటింట్లోనే హోటల్ కంటే అద్భుతమైన దోశను తయారు చేసుకోవచ్చు. హోటల్ కి మించిన రుచితో మైసూర్ మసాలా దోశ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు దోశ బియ్యం లేదా సోనా మసూరి బియ్యం మినపప్పు (పొట్టు లేనిది) మెంతులు ఉప్పు బంగాళాదుంపలు ఉల్లిపాయలు పచ్చిమిర్చి ఆవాలు కరివేపాకు పసుపు నూనె. ఎండు మిరపకాయలు వెల్లుల్లి రెబ్బలు చింతపండు తయారీ విధానం -ముందుగా బియ్యం, మినపప్పు, మెంతులను శుభ్రంగా కడిగి 6 గంటల పాటు నానబెట్టాలి. తర్వాత మెత్తగా గ్రైండ్ చేసుకుని ఆ పిండిని సుమారు 8 నుండి 10 గంటల పాటు పులియబెట్టాలి. పిండి ఎంత బాగా పులిస్తే, దోశ అంత రుచిగా, రంధ్రాలతో వస్తుంది. దోశ పోసే ముందు తగినంత ఉప్పు కలపండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో నూనె వేడి చేసి ఆవాలు, కరివేపాకు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయలు వేసి వేయించాలి. ఉల్లిపాయలు లేత గోధుమ రంగులోకి రాగానే పసుపు, ఉప్పు వేసి, ముందుగా ఉడికించి మెదిపి పెట్టుకున్న బంగాళాదుంప మిశ్రమాన్ని కలపాలి. దీన్ని రెండు నిమిషాలు ఉడికించి పక్కన పెట్టుకోండి. -మైసూర్ మసాలా దోశకు అసలైన రుచినిచ్చేది ఎర్ర చట్నీనే. ఇందుకోసం ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, కొంచెం చింతపండు, ఉప్పు వేసి తగినన్ని నీళ్లతో గట్టిగా పేస్ట్ లా రుబ్బుకోవాలి. ఇది దోశ మీద రాయడానికి వీలుగా ఉండాలి. -స్టవ్ మీద పెనం పెట్టి పెనం బాగా వేడెక్కాక మంటను తగ్గించి పిండిని పల్చగా, గుండ్రంగా పరచాలి. దోశ కాస్త ఉడకడం మొదలయ్యాక తయారు చేసుకున్న స్పెషల్ ఎర్ర కారం ఒక చెంచా వేసి దోశ అంతటా ఎర్రగా కనిపించేలా రాయాలి. ఆ తర్వాత దోశపై దోశ చుట్టూ వెన్న వేయండి. వెన్న వాడితే రుచి రెట్టింపు అవుతుంది. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -దోశ బంగారు రంగులోకి మారి క్రిస్పీగా అయినప్పుడు మధ్యలో ఆలూ మసాలా పెట్టి మడవాలి. అంతే వేడి వేడి మైసూర్ మసాలా దోశ రెడీ. -దోశ హోటల్ లో లాగా మంచి ఎరుపు-బంగారు రంగులో రావాలంటే పిండి రుబ్బేటప్పుడు ఒక టేబుల్ స్పూన్ పంచదార లేదా కొంచెం బొంబాయి రవ్వ కలపండి. ఇది దోశను ఎక్స్ ట్రా క్రిస్పీగా మారుస్తుంది.

## నోరూరించే నిమ్మకాయ-ఎండుమిర్చి పచ్చడి..ఆకలి లేకపోయినా లాగించేస్తారు!



భారతీయ భోజనంలో ఎన్ని రకాల కూరలు, సలాడ్లు, సూప్ లు ఉన్నప్పటికీ.. చివరన కొద్దిగా పచ్చడి లేకపోతే ఆ భోజనం అసంపూర్ణంగానే అనిపిస్తుంది. వేడి వేడి అన్నంలో కాస్త నెయ్యి, ఒక స్పూన్ పచ్చడి వేసుకుని తింటే ఆ రుచే వేరు. సాధారణ వంటకాలకు కూడా అద్భుతమైన రుచిని అద్దే శక్తి పచ్చళ్లకు ఉంది. అలాంటి కోవకే చెందుతుంది ఈ నిమ్మకాయ-ఎండుమిర్చి చట్నీ. కేవలం పులుపు, కారం మాత్రమే కాకుండా.. తీపి కూడా కలగలిసి ఉండే ఈ చట్నీని ఒక్కసారి రుచి చూస్తే అస్సలు వదలరు. ఇది పల్లెటూరి శైలిలో చేసే ఒక ప్రత్యేకమైన వంటకం. పరాఠా నుంచి కిచిడీ వరకు, సమోసా నుంచి పెరుగన్నం వరకు.. దేనితో తిన్నా దీని కాంబినేషన్ అదిరిపోతుంది. నిమిషాల్లో తయారయ్యే ఈ హెల్దీ, టేస్టీ చట్నీ ఎలా చేయాలో ఇక్కడ చూడండి. అఝిస్త్రవ: టశీశీసఓ శ్రీఅటవఏఎశీఞబఎవ మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు నిమ్మకాయలు - 2 ఎండు మిరపకాయలు - 5 జీలకర్ర - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు - 3 అల్లం - చిన్న ముక్క బెల్లం లేదా పంచదార - 1 టేబుల్ స్పూన్ నల్ల ఉప్పు- 1 టేబుల్ స్పూన్ సాధారణ ఉప్పు - రుచికి సరిపడా ఆవ నూనె - 2 టేబుల్ స్పూన్లు తయారీ విధానం -ముందుగా నిమ్మకాయలను శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడుచుకోవాలి. వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. నిమ్మకాయలోని గింజలను పూర్తిగా తొలగించాలి. ఒక్క గింజ ఉన్నా చట్నీ చేదుగా మారిపోతుంది. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! -స్టవ్ వెలిగించి ఒక చిన్న పాన్‌ను వేడి చేయండి. అందులో జీలకర్ర, ఎండు మిరపకాయలను వేసి దోరగా వేయించుకొని పక్కన పెట్టుకోండి. -తర్వాత మిక్సీ గిన్నెలో కట్ చేసిన నిమ్మకాయ ముక్కలు, వేయించిన మిరపకాయలు, జీలకర్ర, వెల్లుల్లి, అల్లం, సాధారణ ఉప్పు, నల్ల ఉప్పు,ఒక స్పూన్ బెల్లం వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఒక చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ఆవ నూనెను వేడి చేయండి. నూనె వేడెక్కాక స్టవ్ ఆపేసి అది పూర్తిగా చల్లారిన తర్వాత ఈ చట్నీలో కలపండి. దీంతో చట్నీ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది మరియు రుచి రెట్టింపు అవుతుంది. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -ఆలు పరాఠా, గోబీ పరాఠా లేదా చపాతీతో నంచుకుని తింటే అద్భుతంగా ఉంటుంది. వేడి కిచిడీ, పప్పు అన్నం లేదా ముఖ్యంగా పెరుగన్నంలోకి ఈ చట్నీని నంజుకుంటే ఆ రుచిని మాటల్లో వర్ణించలేం. సాయంత్రం వేళ సమోసాలు, బజ్జీలు లేదా పకోడీలతో దీన్ని డిప్ గా కూడా వాడవచ్చు.

## ఎముకల బలహీనతకు చెక్ పెట్టే మఖానా హల్వా..



మన ఆరోగ్యానికి బోలెడంత మేలు చేసే ఆహారాల్లో మఖానా ఒకటి. బీహార్, యూపీ ప్రాంతాల్లోనే దీని సాగు ఎక్కువగా ఉంటుంది. మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా రోజూ మఖానా తింటారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రధాని మోదీ మఖానా గురించి చెప్పిన తర్వాత చాలామంది దానిని తినడం ప్రారంభించారు. సాధారణంగా మనం మఖానాలను నెయ్యిలో వేయించుకుని స్నాక్ గా తింటాం లేదా ఖీర్ చేసుకుంటాం. కానీ ఎప్పుడైనా మఖానా హల్వా రుచి చూశారా? ఇది చాలా అరుదైన, అద్భుతమైన వంటకం. ముఖ్యంగా ఎముకల బలహీనత ఉన్నవారికి, పిల్లలకు, ఉపవాస సమయంలో తక్షణ శక్తిని కోరుకునే వారికి ఇది దివ్యౌషధం లాంటిది. ఇది నోట్లో పెట్టుకోగానే కరిగిపోయేంత మృదువుగా ఉంటూనే, అద్భుతమైన రుచిని అందిస్తుంది. కేవలం 15-20 నిమిషాల్లో మఖానా హల్వా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి. కావలసిన పదార్థాలు మఖానా: 2 కప్పులు (50-60 గ్రాములు) చిక్కటి ఫుల్ క్రీమ్ పాలు: 2 కప్పులు చక్కెర: అర కప్పు నెయ్యి: 3-4 టేబుల్ స్పూన్లు ఏలకుల పొడి: అర టీస్పూన్ డ్రై ఫ్రూట్స్: 2 టేబుల్ స్పూన్లు (బాదం, జీడిపప్పు, పిస్తా తరుగు) కుంకుమపువ్వు: చిటికెడు తయారీ విధానం -ముందుగా స్టవ్ వెలిగించి, మందపాటి అడుగు ఉన్న పాన్ పెట్టుకోండి. అందులో 1 టీస్పూన్ నెయ్యి వేసి వేడెక్కాక మఖానాలను వేయండి. మీడియం మంట మీద మఖానాలు కరకరలాడేలా అయ్యే వరకు వేయించుకోవాలి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి!ాశీషవతీవం దీఎ మీుశీఱర్ ఱఅ ఎఱయిఝుఝుఝు : రోజూ తిరుగుతూనే ఉంటా, ఇక్కడ మావోయిస్టులు అంటే భయమేస్తుంది- వేయించిన తర్వాత మఖానాలను ఒక ప్లేట్ లోకి తీసుకుని చల్లారనివ్వండి. -చల్లారిన మఖానాలను మిక్సీ జార్ లో వేసుకుని గ్రైండ్ చేయాలి. మఖానాలను మరీ మెత్తని పిండిలా కాకుండా, కొంచెం బరకగా ఉండేలా చేసుకోవాలి. దీనివల్ల హల్వా ఆకృతి చాలా బాగుంటుంది. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో మరికొంత నెయ్యి వేసి తరిగిన బాదం, జీడిపప్పు, పిస్తాలను వేసి దోరగా, బంగారు రంగు వచ్చే వరకు వేయించుకుని పక్కన పెట్టుకోండి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -మిగిలిన నెయ్యిలో సిద్ధం చేసుకున్న మఖానా పొడిని వేసి తక్కువ మంటపై 1-2 నిమిషాల పాటు వేయించాలి. ఇలా చేయడం వల్ల మఖానాలోని పచ్చి వాసన పోయి, కమ్మని నెయ్యి వాసన వస్తుంది. -ఇప్పుడు పాన్ లో పాలను నెమ్మదిగా పోస్తూ మరో చేత్తో మిశ్రమాన్ని కలుపుతూ ఉండాలి. మఖానా పొడి పాలను త్వరగా పీల్చుకుంటుంది కాబట్టి ఉండలు కట్టకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండాలి. -మిశ్రమం చిక్కబడి పాన్ నుండి వేరుపడుతున్నప్పుడు అందులో చక్కెర,ఏలకుల పొడి, నానబెట్టిన కుంకుమపువ్వు పాలను వేయండి. చక్కెర పూర్తిగా కరిగి, హల్వా దగ్గర పడే వరకు బాగా కలుపుతూ ఉండాలి. -చివరగా పాన్ లో నేతిలో వేయించి పెట్టుకున్న డ్రై ఫ్రూట్స్ వేసి బాగా కలపండి. హల్వా నుండి నెయ్యి బయటకు రావడం ప్రారంభించినప్పుడు స్టవ్ ఆఫ్ చేయండి. -అంతే ఎంతో రుచికరమైన, ఆరోగ్యకరమైన మఖానా హల్వా రెడీ.

## ఉల్లి,వెల్లుల్లి లేకుండానే అద్భుతమైన రుచి..



భారతీయ వంటగదిలో కొత్తిమీరకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇది కేవలం వంటలకు సువాసనను లేదా అలంకరణను ఇచ్చే ఆకు మాత్రమే కాదు ఇందులో అద్భుతమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. సాధారణంగా మన ఇళ్లలో చట్నీలు చేసేటప్పుడు రుచి కోసం ఉల్లిపాయలు, వెల్లుల్లి వాడుతుంటాం. కానీ ఉల్లి, వెల్లుల్లి లేకుండా కొత్తిమీర చట్నీ తయారుచేసుకోవచ్చు. ఈ చట్నీతో ఇడ్లీ తింటుంటే ఎన్నైనా పోతూ ఉంటాయి. ఉల్లి, వెల్లుల్లి లేని ఈ చట్నీ తేలికగా జీర్ణమవుతుంది, కాబట్టి వృద్ధులు, చిన్నపిల్లలు కూడా నిశ్చింతగా తినవచ్చు.మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు కొత్తిమీర: 2 పెద్ద కట్టలు పచ్చిమిర్చి: 6-8 మినపప్పు: 2 టేబుల్ స్పూన్లు శనగపప్పు: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర: 1 టీ స్పూన్ చింతపండు: చిన్న నిమ్మకాయ సైజు బెల్లం: చిన్న ముక్క నూనె: 2 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా ఇంగువ: చిటికెడు నూనె: 1 టీ స్పూన్ ఆవాలు: అర టీ స్పూన్ జీలకర్ర: అర టీ స్పూన్ ఎండుమిర్చి: 1 కరివేపాకు: 1 రెమ్మ తయారీ విధానం -ముందుగా కొత్తిమీరను వేర్ల నుండి వేరు చేసి కాడలతో సహా తీసుకోవాలి. దీనిని నీటిలో రెండు, మూడు సార్లు శుభ్రంగా కడిగి, నీరు ఆరేలా పక్కన పెట్టుకోవాలి. పచ్చిమిర్చిని తొడిమలు తీసి పెట్టుకోండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! -స్టవ్ వెలిగించి ఒక బాండీ పెట్టి అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేయండి. నూనె వేడెక్కాక మినపప్పు, శనగపప్పు వేసి దోరగా వేయించాలి. పప్పులు బంగారు రంగులోకి మారుతున్నప్పుడు జీలకర్ర వేసి, ఆ వెంటనే పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. పచ్చిమిర్చి తెల్లగా మారాక, వీటిని ఒక ప్లేట్ లోకి తీసుకుని చల్లారనివ్వాలి. -అదే బాండీలో మరో స్పూన్ నూనె వేసి శుభ్రం చేసుకున్న కొత్తిమీరను వేయాలి. దీనితో పాటే చింతపండును కూడా వేయండి. కొత్తిమీరను మరీ ఎక్కువగా వేయించకూడదు. పచ్చి వాసన పోయి, ఆకులు కాస్త మెత్తబడే వరకు సుమారు 2-3 నిమిషాలు వేయించి స్టవ్ ఆపేయండి. దీనిని కూడా పూర్తిగా చల్లారనివ్వాలి. -ఒక మిక్సీ జార్ తీసుకుని, ముందుగా వేయించి పెట్టుకున్న పప్పులు, పచ్చిమిర్చి మిశ్రమాన్ని వేయాలి. దీనిని బరకగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు అందులో వేయించిన కొత్తిమీర, చింతపండు, రుచికి సరిపడా ఉప్పు, చిన్న బెల్లం ముక్క వేయాలి. అవసరమైతే కొద్దిగా నీరు 2-3 స్పూన్లు పోసి మెత్తగా పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -చివరగా స్టవ్ పై చిన్న కడాయి పెట్టి 1 టీ స్పూన్ నూనె వేయండి. నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించండి. చివరగా చిటికెడు ఇంగువ వేసి స్టవ్ ఆపేయండి. ఈ పోపును గ్రైండ్ చేసుకున్న చట్నీలో కలిపేయండి. అంతే ఎంతో రుచికరమైన, ఘుమఘుమలాడే కొత్తిమీర చట్నీ రెడీ.

## చపాతీ,బటర్ నాన్‌లోకి ది బెస్ట్ కాంబినేషన్..



ఎప్పుడూ ఒకే రకమైన ఎగ్ కర్రీ, ఎగ్ బుర్జీ లేదా ఆమ్లెట్ తిని మీకు బోర్ కొట్టిందా? మీ ఇంటి సభ్యులు మళ్ళీ కోడిగుడ్డు కూరేనా? అని అడుగుతున్నారా? సాధారణంగా మనం పంజాబీ దాబాలో లేదా పెద్ద రెస్టారెంట్లలో తినే ఎగ్ మసాలా కర్రీకి ఒక ప్రత్యేకమైన రుచి ఉంటుంది. ఆ రుచిని ఇప్పుడు మీరు మీ వంటింట్లోనే చాలా సులభంగా ఆస్వాదించవచ్చు. చపాతీ, రోటీ, నాన్, పూరీ, దోస లేదా వేడి వేడి అన్నంలోకి ఈ పంజాబీ ఎగ్ మసాలా అద్భుతమైన కాంబినేషన్. పంజాబీ స్టైల్ ఎగ్ మసాలా కర్రీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి. అఝిస్త్రవ: నష్ట్రుఝు ర్ఎశ్రీవఏఎశీఞబఎవ మంచం మీద కూర్చొని తింటున్నారా? వాస్తు శాస్త్రం చెబుతున్న భయంకరమైన నిజాలు! కావలసిన పదార్థాలు ఉడికించిన గుడ్లు - 4 నూనె - సరిపడా లవంగాలు - 4 బిర్యానీ ఆకు (బే లీఫ్) - 1 యాలకులు - 2 ఉల్లిపాయలు - 2 పచ్చిమిర్చి - 1 అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ టమోటాలు - 2 పసుపు - అర టీస్పూన్ కారం - 1 టీస్పూన్ ధనియాల పొడి - 1 టీస్పూన్ గరం మసాలా పొడి - పావు టీస్పూన్ నీళ్లు - గ్రేవీకి సరిపడా కొత్తిమీర - గార్నిష్ కోసం కొద్దిగా తయారీ విధానం -ముందుగా కోడిగుడ్లను నీటిలో వేసి బాగా ఉడికించండి. ఉడికిన తర్వాత వాటి పొట్టు తీసి, ఒక్కో గుడ్డును నిలువుగా రెండు భాగాలుగా కట్ చేసి పక్కన పెట్టుకోండి. డేటింగ్ యాప్స్ లో అమ్మాయిల మనసు గెలవాలా? వెంటనే మీ ప్రొఫైల్ ఇలా మార్చేయండి! ఇప్పుడు స్టవ్ వెలిగించి, ఒక బాండీలో సరిపడా నూనె వేడి చేయండి. నూనె వేడెక్కాక అందులో లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు వేసి ఒక 30 సెకన్ల పాటు వేయించండి. మసాలా దినుసుల నుండి మంచి సువాసన వస్తుంది. -ఇప్పుడు బాండీలో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించండి. ఉల్లిపాయలు పారదర్శకంగా మారే వరకు వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ , తురిమిన ఉల్లిపాయ వేసి కలపాలి. -ఉల్లిపాయలోని పచ్చి వాసన పోయి, బంగారం రంగు వచ్చే వరకు సుమారు 3 నిమిషాల పాటు బాగా వేయించాలి. ఉల్లిపాయ పేస్ట్ బాగా వేగిన తర్వాత, టమోటా తురుము వేసి కలపాలి. ఇందులోనే పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. పాతకాలపు పద్ధతిలో పచ్చి బొప్పాయి ఊరగాయ..వేడి వేడి అన్నంలోకి సూపర్ కాంబినేషన్ -ఈ మిశ్రమాన్ని నూనె పైకి తేలేంత వరకు సన్నని మంటపై వేయించాలి. -మసాలా పచ్చి వాసన పోయిన తర్వాత అందులో సుమారు అర కప్పు నీళ్లు పోసి కలపాలి. గ్రేవీ చిక్కబడే వరకు మూత పెట్టి ఉడికించాలి. -గ్రేవీ దగ్గర పడి, చిక్కగా మారుతున్నప్పుడు మనం ముందుగా కట్ చేసి పెట్టుకున్న ఉడికించిన గుడ్లను మెల్లగా గ్రేవీలో వేయాలి. గుడ్లకు మసాలా బాగా పట్టేలా నెమ్మదిగా కలపాలి. చివరగా సన్నగా తరిగిన తాజా కొత్తిమీర చల్లి స్టవ్ ఆఫ్ చేయాలి. 0అంతే గుమగుమలాడే వేడి వేడి పంజాబీ స్టైల్ ఎగ్ మసాలా రెడీ. దీనిని సర్వింగ్ బౌల్ లోకి తీసుకుని చపాతీతో గానీ, బటర్ నాన్ తో గానీ వడ్డిస్తే ప్లేట్ ఖాళీ అవ్వాల్సిందే.



# బికినీలో పూజా హెగ్డే స్టన్నింగ్ లుక్ –

టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ, తాజాగా షేర్ చేసిన బోల్డ్ అండ్ స్టైలిష్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కలర్‌ఫుల్ బికినీ టాప్, డెనిమ్ షార్ట్స్‌లో పూజా తన అందచందాలతో నెటిజన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. "ఒక మంచి స్టూడెంట్‌లా నేను ఈ అసైన్‌మెంట్‌ను చాలా సీరియస్‌గా తీసుకున్నాను" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఆ విశేషాలు చూద్దాం.. బికినీలో సెగలు రేపుతున్న బుట్టబొమ్మ: పూజా హెగ్డే అంటేనే గ్లామర్‌కు కేరాఫ్ అడ్రస్. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే కుర్రకారుకు చెమటలు పట్టడం ఖాయం. 'అగువా బెండిటా మాలోరీ హార్వెస్ట్' బ్రాండ్‌కు చెందిన మల్టీ కలర్ ఫ్లోరల్ ప్రింట్ బికినీ టాప్‌లో ఆమె మెరిసిపోతోంది. ఇక దానికి జతగా లో-రైజ్ డెనిమ్ షార్ట్స్, నడుముకి సన్నని చైన్ ధరించి పక్కా బీచ్ లుక్‌లో స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు: కేవలం ఫోటోలే కాకుండా, పూజా ఇచ్చిన కాన్ఫిడెంట్ పోజులు ఆమె ఫ్యాన్స్ మనసు గెలుచుకుంటున్నాయి. ఫోటోలకు ఆమె జోడించిన క్యాప్షన్ కూడా ఫన్నీగా ఉండటంతో లైకులు, కామెంట్లతో సోషల్ మీడియా హోరెత్తిపోతోంది. ఇక ఈ రేంజ్ గ్లామర్ షో చూసిన అభిమానులు "పూజా ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. తన ఫిట్‌నెస్‌తో పూజా టెంపరేచర్‌ను ఒక్కసారిగా పెంచేసింది. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ హిస్టరీ: తెలుగులో పూజా హెగ్డేకు తిరుగులేని క్రేజ్ ఉంది. 'అల వైకుంఠపురములో', మహర్షి, అరవింద సమేత, దువ్వాడ జగన్నాథం వంటి బ్లాక్ బస్టర్ హిట్లతో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. గ్లామర్‌తో పాటు తన నటనతోనూ ప్రేక్షకులను మెప్పించి టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబడింది. కేవలం ఇక తెలుగులోనే కాదు, తమిళంలో విజయ్ సరసన 'బీస్ట్' సినిమాతో, గత ఏడాది కూలి సినిమాలో ఓ సాంగ్ తో నూ సూపర్ సక్సెస్ అందుకుంది.. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం పూజా తన కెరీర్‌లో వరుస సినిమాలతో దూసుకుపోతోంది. కోలీవుడ్ స్టార్ విజయ్‌తో ఆమె నటించిన 'జన నాయగన్' చిత్రం త్వరలోనే విడుదల కాబోతోంది. ఇక బాలీవుడ్‌లో వరుణ్ ధావన్ సరసన 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా జూన్ 4న థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. వరుసగా పెద్ద ప్రాజెక్టులు చేతిలో ఉండటంతో పూజా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి పూజా హెగ్డే తన గ్లామర్ అండ్ స్టైల్‌తో మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియా ద్వారా తన అభిమానులను ఎలా అలరించాలో ఈ బుట్టబొమ్మకు బాగా తెలుసు. జూన్ నెలలో ఆమె నటించిన సినిమాలు రాబోతుండటంతో బాక్సాఫీస్ వద్ద పూజా ఎలాంటి హవా చూపిస్తుందో వేచి చూడాలి!




# టాలీవుడ్‌లో ఫ్లెక్సీ టికెట్ రేట్ల పై చర్చ!

తెలుగు చిత్ర పరిశ్రమలో టికెట్ ధరల వ్యవహారం ఎప్పుడూ హాట్ టాపికే. ముఖ్యంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో పెంచుతున్న ధరలు సామాన్య ప్రేక్షకుడిని థియేటర్లకు దూరం చేస్తున్నాయనే వాదన చాలా కాలంగా వినిపిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో, బెంగళూరు, ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాల్లో విజయవంతంగా అమలవుతున్న ఫ్లెక్సీ ప్రైసింగ్ విధానాన్ని టాలీవుడ్‌లో కూడా ప్రవేశపెట్టాలని నిర్మాతలు యోచిస్తున్నారు. ఈ విధానం వల్ల వారాంతాల్లో ఒక ధర, పనిదినాల్లో మరో ధర ఉండే అవకాశం ఉంటుంది. ఇది బాక్సాఫీస్ సమీకరణాలను మార్చేస్తుందని ట్రేడ్ వర్గాలు సైతం భావిస్తున్నాయి. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన తరుణంలో పాత ధరలతో పెట్టుబడిని వెనక్కి రాబట్టడం కష్టమవుతోంది. అందుకే రద్దీ ఎక్కువగా ఉండే శని, ఆదివారాల్లో ధరలను కొంచెం ఎక్కువగా ఉంచి కలెక్షన్లు తగ్గే సోమవారం నుండి గురువారం వరకు ధరలను తగ్గించడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుందని ఆశిస్తున్నారు. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు పనిదినాల్లో తక్కువ ధరకే సినిమా చూసే వెసులుబాటు కలుగుతుందని తద్వారా ఫుట్‌ఫాల్స్ పెరుగుతాయని నిర్మాతల మండలి భావిస్తోంది. సినిమా టికెట్ ధరలు, క్యాంటీన్ ఖర్చుల పట్ల ప్రేక్షకులు తీవ్ర అసహనంతో ఉన్నారు. ఓటీటీల రాకతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గించిన సమయంలో, ఫ్లెక్సీ ప్రైసింగ్ పేరుతో వారాంతాల్లో ధరలు మరింత పెంచితే అది రివర్స్ అయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కేవలం బ్లాక్ బస్టర్ టాక్ వచ్చిన సినిమాలకే ప్రేక్షకులు ఎంత ధరైనా పెట్టి చూస్తారని యావరేజ్ సినిమాలకు ఫ్లెక్సీ రేట్లు పెంచితే ఓపెనింగ్స్ దెబ్బతినే అవకాశం ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విధానం సక్సెస్ కావాలంటే దానిని అమలు చేసే తీరుపై స్పష్టత ఉండాలి. దీన్ని వాడుకోవడం పక్కాగా తెలిసినప్పుడే సాధ్యమవుతుంది. కేవలం రేట్లు పెంచడమే కాకుండా డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు నిజంగానే ధరలను తగ్గించి ప్రేక్షకులను ఆకర్షించాలి. కొన్ని మల్టీప్లెక్స్ లు ఇప్పటికే వీక్ డేస్ లో తక్కువ ధరలను అమలు చేస్తున్నప్పటికీ అది పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. ప్రతి సినిమాకు ఒకే రకమైన ధర కాకుండా సినిమా బడ్జెట్ , క్రేజ్ ని బట్టి ధరలను నిర్ణయించే పారదర్శకమైన వ్యవస్థ అవసరమని ఇండస్ట్రీ పెద్దలు అభిప్రా యపడుతున్నారు. తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పెద్ద సినిమాలకు ప్రత్యేక ధరల పెంపునకు అనుమతులు ఇస్తున్నాయి. అయితే ఇది కేవలం మొదటి వారం లేదా పది రోజులకు మాత్రమే పరిమితం అవుతోంది. అలా కాకుండా సినిమా రన్‌ను బట్టి డైనమిక్ పద్ధతిలో ధరలు మారితే చిన్న సినిమాలకు కూడా మంచి ఆదరణ లభించే అవకాశం ఉంటుంది. టికెట్ ధర తక్కువగా ఉన్నప్పుడు ప్రేక్షకులు థియేటర్లలో సినిమా చూడటానికి మొగ్గు చూపుతారని -హనుమాన్- వంటి చిత్రాల విజయాలు నిరూపించాయి. ఫ్లెక్సీ ప్రైసింగ్ అనేది రెండంచుల కత్తి లాంటిది. దీనిని లాభాల కోసమే కాకుండా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే మార్గంగా వాడితేనే టాలీవుడ్‌కు మేలు జరుగుతుంది. ప్రభుత్వాలు, నిర్మాతలు , ఎగ్జిబిటర్లు సమన్వయంతో నిర్ణీత ధరల పట్టికను రూపొందించినప్పుడే ఈ విధానం విజయవంతం అవుతుంది. సినిమా అనేది సామాన్యుడికి అందుబాటులో ఉండే వినోదంగా ఉన్నంత కాలమే పరిశ్రమ బాగుంటుంది. ధరల భారంతో వారిని దూరం చేసుకోకూడదని సినీ అభిమానులు కోరుకుం టున్నారు.

# డ్రెస్సింగ్ స్టైల్‌తోనే సెగలు రేపుతున్న శోభిత!




ఫ్యాషన్ అంటే కేవలం ఖరీదైన బ్రాండ్లు కాదు, మనం ధరించే దుస్తులను ఎంత హుందాగా క్యారీ చేస్తామనేదే అసలైన ఫ్యాషన్ అని నిరూపిస్తోంది శోభితా ధూళిపాళ. నెట్, ఆర్గాంజా, షీర్ చీరలను ధరించడంలో ఆమెకంటూ ఒక ప్రత్యేక శైలి ఉంది. మనీష్ మల్హోత్రా నుండి సబ్యసాచి వరకు టాప్ డిజైనర్లు రూపొందించిన పారదర్శక దుస్తుల్లో ఆమె కనిపిస్తుంటే, ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ విశేషాలు చూద్దాం.. శోభితా ఫ్యాషన్ సెన్స్ గురించి చెప్పాలంటే ఆమెకి ఎవరు సాటి రారనే చెప్పాలి. ఆమె ఫోటో షూట్స్ చుస్తే ఎవరికైనా వావ్ అనాలనిపిస్తుంది. ఇక ఆమె కట్టిన సిల్వర్ సీక్విన్ నెట్ చీర గురించి కచ్చితంగా చెప్పాలి. ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించిన ఈ సిల్వర్ వర్క్ చీరలో ఆమె ఒక దేవకన్యలా మెరిసిపోయింది. దీనికి జతగా స్వీట్ హార్ట్ నెక్ లైన్ బ్లౌజ్, వేవీ హెయిర్ స్టైల్‌తో ఆమె ఇచ్చిన పోజులు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. నెట్ చీరను ఇంత క్లాసీగా కట్టడం శోభితకే సాధ్యమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ మెరుపులు: ఇటీవల జరిగిన ఒక అవార్డు వేడుకలో శోభితా సబ్యసాచి డిజైన్ చేసిన షీర్ ఎంబ్రాయిడరీ చీరలో కనిపించింది. పారదర్శకమైన ఫ్యాబ్రిక్ మీద అద్భుతమైన ఫ్లోరల్ మోటిఫ్స్, జిగేల్ మనే సీక్విన్ డీటెయిలింగ్‌తో ఉన్న ఈ చీర ఆమెకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఆ పిక్ సోషల్ మీడియా లో పోస్ట్ చేయగానే ఫాన్స్ నుండి దిగి వచ్చిన దేవ కన్య లాగ ఉందని కామెంట్స్ తో నింపేశారు. ఇక ఏ రెడ్ కార్పెట్ ఈవెంట్ అయినా, తన సొంత స్టైల్‌తో ఆ వేదికకే ప్రత్యేక ఆకర్షణగా నిలవడం శోభితా ప్రత్యేకత. రాణి ఆర్గాంజా.. పాతకాలపు అందం: ఇక కేవలం గ్లామర్ మాత్రమే కాదు, మన భారతీయ సంప్రదాయాన్ని ఆధునిక హంగులతో చూపించడంలో శోభితా ఎప్పుడూ ముందుంటుంది. తోరాణి బ్రాండ్ నుండి వచ్చిన ఆర్గాంజా శారీ సెట్లలో ఆమె లుక్ అద్భుతం. ఇక స్వచ్ఛమైన తెల్లటి ఆర్గాంజా మీద ఆరి ఎంబ్రాయిడరీ చేసిన ఈ చీర, ఆమెకు ఒక వింటేజ్ అందాన్ని ఇచ్చింది. చందేరీ బ్లౌజ్‌తో ఆమె కట్టిన ఈ శైలిని చూసి ఫ్యాషన్ ప్రియులు 'పిక్చర్ పర్ఫెక్ట్' అని ప్రశంసిస్తున్నారు. గోల్డ్ సీక్విన్ హంగామా: మరో ఫోటోషూట్‌లో శోభితా సీమా గుజ్రాల్ డిజైన్ చేసిన గోల్డ్ సీక్విన్ చీరలో ధగధగ మెరిసిపోయింది. దీనికి అమ్రపాలి జ్యువెలరీని జతచేసి పక్కా దేశీ ఫ్యాషన్ ఐకాన్‌లా కనిపించింది. ఇక నితికా గుజ్రాల్ డిజైన్ చేసిన బ్లష్ పింక్ నెట్ చీరలో ఆమె లుక్ చాలా సాఫ్ట్‌గా, ఎలిగెంట్‌గా ఉంది. ఇలా రకరకాల షీర్ ఫ్యాబ్రిక్స్‌ను క్యారీ చేయడంలో శోభితాకు సాటి మరెవరూ లేరని చెప్పాలి. శోభితా ధూళిపాళ అంటేనే ఒక బ్రాండ్ ఆఫ్ క్లాస్ అండ్ గ్రేస్. ఫ్యాషన్ అనేది మనం వేసుకునే బట్టల్లోనే ఉంటుందని, వాటిని ఆత్మవిశ్వాసంతో ధరించినప్పుడే అసలైన అందం వస్తుందని ఆమె నిరూపిస్తోంది.

# టాలీవుడ్ లో చేతులు మారిన మరో క్రేజీ ప్రాజెక్టు



టాలీవుడ్‌లో ఒకప్పుడు కామెడీ ఎంటర్‌టనర్స్‌కు ప్రత్యేకమైన బ్రాండ్‌గా నిలిచిన డైరెక్టర్ శ్రీను వైట్ల ఇప్పుడు మళ్లీ తన వింటేజ్ స్టైల్‌తో బలమైన కంబ్యాక్‌కు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఆయన హీరో శర్వానంద్ తో చేయనున్న భారీ ఎంటర్‌టైనర్ చుట్టూ ఆసక్తికరమైన చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన నిర్మాత మార్పు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, కొన్ని అనివార్య కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. దీంతో నిర్మాత అనిల్ సుంకర ఈ సినిమాను టేకోవర్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే కథ, స్క్రీన్‌ప్లే పనులు పూర్తయిన ఈ సినిమాను శ్రీను వైట్ల పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారట. గత కొంతకాలంగా వరుస ఫెయిల్యూర్స్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీను వైట్లకు ఇది చాలా కీలకమైన ప్రాజెక్ట్‌గా మారింది. ముఖ్యంగా ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్‌గా నిలిచిన దూకుడు, రెడీ, కింగ్ తరహా వినోదాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. శర్వానంద్ కామెడీ టైమింగ్, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ రెండింటినీ బాగా ఉపయోగించేలా స్క్రిప్ట్‌ను డిజైన్ చేశారని తెలుస్తోంది. ఈ సినిమాతో శర్వానంద్‌కు ఫుల్ లెంగ్త్ కమర్షియల్ కామెడీ హిట్ ఇవ్వాలని డైరెక్టర్ బలంగా ఫోకస్ చేస్తున్నారట. ఇక ఈ సినిమాలో కీలక పాత్ర కోసం అరవింద్ స్వామి పేరు కూడా వినిపించడం ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే పలు భాషల్లో విలక్షణ పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ స్వామి ఈ సినిమాలో నటిస్తే ప్రాజెక్ట్ రేంజ్ మరింత పెరిగే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా శ్రీను వైట్ల సినిమాల్లో హీరో- విలన్ ట్రాక్‌లు ఎప్పుడూ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తుంటాయి. ఈ నేపథ్యంలో అరవింద్ స్వామి పాత్ర ఎలా ఉండబోతుందన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. మరోవైపు శర్వానంద్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను స్పెషల్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు శర్వానంద్ కెరీర్ కు కూడా ఈ సినిమా చాలా కీలకంగా మారింది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యూత్‌ను టార్గెట్ చేస్తూ శ్రీను వైట్ల స్టైల్‌లో వచ్చే ఎంటర్టైన్మెంట్ ఇప్పుడు ఎంతవరకు కనెక్ట్ అవుతుందన్నది ఆసక్తికరంగా మారింది. మేకర్స్ ఈ సినిమాను వీలైనంత త్వరగా సెట్స్‌పైకి తీసుకెళ్లి, వచ్చే సంక్రాంతి బరిలో నిలపాలని ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. సంక్రాంతి సీజన్‌లో భారీ సినిమాల మధ్య కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇంకా రావాల్సి ఉన్నప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. మరి ఈ సినిమాతో అయినా శ్రీను వైట్ల నిజంగానే తన వింటేజ్ మ్యాజిక్ ను తిరిగి చేయగలరా అనేది ఆసక్తికరంగా మారింది.



# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్

వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదివ ంంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది. కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. చాశ్రీంశీ =ముఃం - రష్మిక మెడలో తాళి.. చేతులు వణికాయంటున్న విజయ్ చాఃజవతీఅంవఎవత్ తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు. ఆడీలను దాటి మూడవ స్థానానికి! సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రోమోలలో కృతి లుక్స్ చూస్తుంటే తన కెరీర్‌లోనే అత్యంత గ్లామరస్ పాత్రను పోషిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్‌తో ఈ బ్యూటీ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇది వీరిద్దరి కలయికలో వస్తున్న రెండో చిత్రం కావడం విశేషం.